


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:225 బుధవారం ,8-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only



## వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### మహర్షిగా మారిన వాల్మీకి
# అందరికీ ఆదర్శనీయం

**తాడేపల్లి అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**
ప్రపంచానికి రామాయణ ఇతిహాసాన్ని అందించిన మహర్షి వాల్మీకి, వేటగాడైన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు అంటూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో సందేశం పంపించారు.

**వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు**



మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషా శ్రీచరణ్, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, ధర్మాన కృష్ణదాస్, పార్టీ సీనియర్ నేతలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, దూలం నాగేశ్వరరావు, బి.వై.రామయ్య తదితరులు పాల్గొన్నారు

## సీజేఐపై బూటుతో దాడికి యత్నం..
### ఘటనను ఖండించిన మాజీ రాష్ట్రపతి



**( లక్ష్యం న్యూస్ )**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ,భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్. గవాయ్‌పై బూటుతో దాడియత్నం ఘటనపై స్పందించారు. జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండించిన వెంకయ్యనాయుడు, దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం జస్టిస్ గవాయ్‌కి సంబంధిచిన వ్యక్తిగత అంశం కాదని, సమాజానికి, వ్యవస్థకు సంబంధించిన విషయమని వ్యాఖ్యానించారు.పార్టీ మారితే రాజీనామా చేయాలి ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీకి మారిన ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు అన్నారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ మారి కొంతమంది మంత్రులు కూడా అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహరించకూడదని హితవు పలికారు. ప్రజలకు అందించే ఉచిత పథకాలు పరిధి దాటుతున్నాయని ఆయన విమర్శించారు. ఇలాంటి పథకాల కోసం ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని అన్నారు. అప్పులు తీసుకువచ్చేటప్పుడు ఆయా ప్రభుత్వాలు వాటిని ఎలా తీరుస్తామనే విషయాన్ని ప్రజలకు చెప్పాలని, ఇందుకోసం అసెంబ్లీలో చర్చించాలని అన్నారు.

# హాస్టళ్లు బాగుచేయండి..

**విజయవాడ అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**
కురుపాంలోని గిరిజన గురుకులంలో విద్యార్థినులు(2) మృతి చెందిన ఘటనప నేపథ్యంలో... కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు చేశారు. 22 ఏళ్ల తర్వాత రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పడం కన్నా, ప్రస్తుతం సంక్షేమ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై తక్షణం దృష్టి సారించాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు 2047 విజన్‌తో ఏం ప్రయోజనం? వారి సమస్యలు పరిష్కరించకుండా సుదూర భవిష్యత్తు గురించి మాట్లాడటం సరికాదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027'ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.కురుపాంలో జరిగినటువంటి భాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు, హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

## సీజేఐ గవాయ్‌పై దాడిని ఖండించిన వైయస్ జగన్



**తాడేపల్లి: అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖండించారు. సీజేఐ గవాయ్‌పై సుప్రీం కోర్టులో జరిగిన దాడి కలవరపరచే విషయం అంటూ ట్వీట్ చేశారు. "ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదు,. దేశంలోని అత్యున్నత న్యాయ సంస్థ గౌరవానికే ఇది అవమానకరమైనది. మనం అందరం కలిసి రాజ్యాంగ బద్ధ సంస్థల సమగ్రతను కాపాడుదాం" అంటూ ఎక్స్ వేదికగా వైయస్ జగన్ పేర్కొన్నారు.

## మందుబాబులకూ
### చంద్రబాబు వెన్నుపోటు



**తాడేపల్లిఅక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ ):**
ఎన్నికల ముందు సరసమైన ధరలకే నాణ్యమైన మద్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నకిలీ మద్యం సరఫరా చేస్తూ మందుబాబు లకూ వెన్నుపోటు పొడిచారని వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్, లోకేష్.. గత 16 నెలలుగా ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సరసమైన ధరలకే నాణ్యమైన మద్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఏకైక ప్రభుత్వం కూటిమిదే అని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఇక నుంచి కలుగు నాయుడు అని పిలవాలని అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఆయన.. ఆ కలుగు నుంచి బయటకు రారంటూ సెటైర్లు వేశారు. మంగళవారం మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు తనకు పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు. అప్పట్నుంచి ప్రతీ ఒక్కరికీ వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నాడు. 85 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం వేస్తాను అన్నాడు. కేవలం 40 లక్షల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. జగన్‌ను విమర్శించి.. ఇప్పుడు తల్లికి వందనంలో కోత పెట్టాడు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు వేస్తానని చెప్పారు. ఒక సంవత్సరం అయిపోయింది. రెండో సంవత్సరం కోతలు కోసి వైయస్ జగన్ వేసిన వారికే వేశారు. వైయస్ జగన్ వాహనమిత్ర వేసినప్పుడు హేళనగా నవ్వారు. ఈ రోజు సిగ్గు ఎగ్గు లేకుండా డ్రైవర్లందరికీ వెన్నుపోటు పొడిచాడు.పేదలకు ఇళ్లు ఇస్తానని చెప్పాడు కొత్త ఇల్లు ఒక్కటి కూడా ఇవ్వలేదు, ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రజలకు పథకాలు అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మందుబాబులకు కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడు. పవన్ కల్యాణ్‌ను ఇకపై కలుగు నాయుడు అని పిలవాలి. ఆ కలుగు నాయుడు కలుగులో నుంచి బయటకు రాడు. ఎన్నికలకు ముందు బయటకు వస్తాడు.. అరుస్తాడు, రెచ్చిపోతాడు. తలకాయ బాదుకుంటాడు.. ఊగిపోతాడు, తూగిపోతాడు, జుట్టు పీక్కుంటాడు. ఆడ పిల్లకు అన్యాయం జరుగుతుంటే.. అఘాయిత్యాలు జరుగుతుంటే కలుగులో నుండి బయటకు రాడు.తలకాయ బాదుకుంటాడు.. జుట్టు పీక్కుంటాడు.. బాబు, పవన్‌ను ఇచ్చిపడేసిన పేర్ని నానివైఎస్ జగన్ ఉన్నప్పుడు మెక్డొనాల్డ్ లేదు, బ్యాక్ పైపర్, మాన్షన్ హౌస్ లేదన్నారు. మరి ఇప్పుడు దొరికే మందు పేరేంటి.. చంద్రబాబు బ్రాండేనా?. టీడీపీ ప్రభుత్వం ఆఫ్రికా నుండి కొత్త ఫార్ములా తెచ్చి కొత్త మందు అమ్ముతున్నారు. సూపర్ సిక్స్ బ్రాండ్, స్పెషల్ స్టేటస్ బ్రాండ్ మందు అంటున్నారు. రాయలసీమలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 1, ఉత్తరాంధ్రలో కూడా ఉన్నాయని ఉందని ఎక్సైజ్ అధికారులే చెబుతున్నారు. టీడీపీ నాయకులను ఆఫ్రికా పంపి కల్తీ మద్యం తయారీ శిక్షణ ఇస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రజలారా మద్యం సేవించడం మానేయండి. లేదా త్రాగకుండా ఉండలేకుంటే మాత్రం కొన్న బార్ వద్దే వాసన చూసి గుర్తుపట్టి తీసుకెళ్లండి. మీ కుటుంబం ముఖ్యం.. కల్తీ మందు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు' అని సూచించారు.

## గత వైసీపీ ప్రభుత్వం పాపాలు
# తమకు శాపాలుగా మారాయి

**విశాఖపట్నం, అక్టోబర్ 7:( లక్ష్యం న్యూస్ )**
మంత్రి సత్య కుమార్ గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో



కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారుజగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు

## జగన్ అబద్ధాల స్టోరీలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

- మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి
- పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియని వ్యక్తి జగన్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**తాడేపల్లి: అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**
అబద్ధం + అవినీతి = జగన్ అన్న విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలు అయింది.. కన్నులు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కుకున్న జగన్, ఏ అబద్ధం అన్నా రక్షించలేకపోతుందా అనే ఆశతో అబద్ధాల తుపానులో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల కంటే ప్రతిపక్ష హోదా ముఖ్యమని అసెంబ్లీకి రాని పులివెందుల ఎమ్మెల్యేకు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు.. జగన్ రెడ్డి చేష్టలకు



గురివింద కూడా సిగ్గుపడుతున్నాయి.. ప్రజలు ఛీ కొట్టిన అబద్దాలు వల్లె వేయడంలో ఏ మాత్రం జగన్ తగ్గడం లేదు.. కేవలం అబద్దాలు చెప్పడానికే నెలకొకసారి తాడేపల్లి ప్యాలెస్ లో వైసీపీ నేతలతో జగన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడు.. జగన్ రెడ్డి అబద్దాలను వైసీపీ పార్టీ నాయకులు ఛీ కొడుతున్నారు.. మంగళవారం తాడేపల్లి ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ సమావేశంలో జగన్ అబద్దాలే అజెండాగా మాట్లాడం సిగ్గుచేటు.. జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయం వ్యాధులతో 30వేల మంది పేదలు మరణించారు. అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయి. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించింది.. జే బ్రాండ్ మద్యంతో పేదల ప్రజల ప్రాణాలు తీసిన జగన్ అండ్ కో మద్యంపై మాట్లాడటం సిగ్గుచేటు.. కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం మద్యం మహిళల తాళిబొట్లు తెంచింది మీరు కాదా? గత 5 ఏళ్లు మద్యం పాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి వేల కోట్లు దోచుకున్నారు.. వైసీపీ హయాంలో రూ. 3,500 కోట్ల కుంభకోణం జరిగినట్లు సిట్ నిర్ధారించింది వాస్తవం కాదా..? జగన్ రెడ్డి మద్యం రేట్లను 150 శాతానికి పైగా పెంచి తాడేపల్లి ప్యాలెస్ ఖనాజా నింపుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో డిజిటల్ పేమెంట్లు లేకుండా 99.38 శాతం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ మాత్రమే జరిపారు. గత ఐదు సంవత్సరాల

## పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించిన మంత్రి లోకేష్......
### - మంత్రి రాకతో గడ్డం వారిపల్లికి భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలు అభిమానులు...



**చంద్రగిరి, అక్టోబర్ 7,( లక్ష్యం న్యూస్ )**
డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.మంత్రి లోకేష్ కు కార్యకర్తలను పేరుపేరునా పరిచయం చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. పనభాకం పంచాయతీ, గడ్డం వారి పల్లెకు చెందిన పల్లినేని సుబ్రమణ్యం నాయుడు సెప్టెంబరు 16, 2025న అనారోగ్యంతో మృతి చెందారు.అక్టోబరు 7వ తేదీ, మంగళవారం ఉదయం 8:20 గంటలకు మంత్రి లోకేష్ నారావారిపల్లి నుండి రోడ్డు మార్గాన పనభాకం సుబ్రమణ్యం నాయుడు స్వగృహానికి చేరుకున్నారు. అనంతరం సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి మంత్రి లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్, ముఖ్య నాయకులు పుష్పాంజలి ఘటించారు.ఆవేదనతో కుంగిపోతున్న సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సంపాదకీయం

## బీహార్ లో కులమే ప్రధానం...

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం 2 దశల్లో బిహార్ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన.. రెండో విడత అదే నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. తొలి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానుండగా.. రెండో విడత ఈనెల 13వ తేదీన మొదలు కానుంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఉపఎన్నికల తేదీలను కూడా ఈసీ వెల్లడించింది.బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్డా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో 'ఇండియా కూటమి' కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు. చాలామంది జెడియు ఎంఎల్ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో . 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్ లోనే ముస్లిం ఎంఎల్ఎల జనాభా ఎక్కువ. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజనే కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఇప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వవాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే ఒకటి కాగా, మరొకటి ప్రశాంత్ కిశోర్ 'జనసూరజ్' ప్రచారం. పంజాబ్‌లో స్థానిక ఉన్నత వర్గాలను తిరస్కరించి ఓటర్లు బయటనుంచి వచ్చిన ఆమ్‌ఆద్మీపార్టీకి ఎలాగైతే పట్టం కట్టారో అలాగే బీహార్‌లో కూడా జరుగుతుందని ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ రాజకీయ అంచనాలు వేస్తున్నారు. కానీ బీహార్ పంజాబ్‌లా కాదు. ఇక్కడ కులం అన్నది చాలా లోతుగా వేళ్లూనుకుంది. కిశోర్ స్వంత వ్యూహం కూడా కులం గణాంకాలను ప్రతిబింబిస్తోంది. ఆయన ప్రచారం కూడా సంప్రదాయ కుల స్వరంపైనే ఆధారపడుతోంది. ఏ పార్టీకి ఫలితాలు ఎలా వస్తాయో చెప్పలేకపోయినా ఇప్పుడు అనిశ్చితి మాత్రం వెంటాడుతోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**నంద్యాల:( లక్ష్యం న్యూస్ )** త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు వైయస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో వైయస్‌ఆర్‌సీపీ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్‌ఆర్‌సీపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామాల రిజర్వేషన్ల ఆధారంగా ప్రతి ఒక్కరికి పోటీ చేసే అవకాశం కల్పించనున్నట్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గ విభేదాలను వీడి కలిసికట్టుగా పని చేయాలని నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## జగన్ అబద్దాల స్టోరీలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

(మొదటిపేజీ తరువాయి )

పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నాడు.. గతంలో కల్తీ మద్యం కారణంగా జంగారెడ్డి గూడెంలో ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం.విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా పరీక్షిస్తున్నాం. రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. శాంపిల్ పరీక్షలను ముడి సరుకు, బ్లెండ్, బాటిలింగ్ సహా డిపోల్లో కూడా పరీక్షలు చేస్తున్నాం. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తున్నాం. మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి : జగన్ అసమర్థ పాలన వలన రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు గ్రహణం పట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. జగన్ ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు మెడికల్ కాలేజీలు పర్యటనలు అంటూ జగన్ కొత్త డ్రామాకు తెరలేపాడు.. జగన్ రెడ్డి చేసిన పాపాలు మెడికల్ కాలేజీలకు శాపాలుగా మారాయి. పీపీపీకి ప్రైవెటైజేషన్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నాడు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఉత్తరాంధ్ర మెడికల్ కాలేజీలకు గత 5 ఏళ్ల లో రూ. 200కోట్లు కూడా ఖర్చు చేయలేదు కానీ...రుషి కొండ ప్యాలెస్ కు మాత్రం రూ.500కోట్లు ఖర్చు పెట్టింది నిజం కాదా..? జగన్ రెడ్డి విలాసవంతంపై ఉన్న శ్రద్ధ వైద్య కళాశాల నిర్మాణంపై లేదు.. వివేకానందరెడ్డిని హత్యచేసి నెత్తుటి మరకలు తుడిచేసి,సాక్ష్యాధారాలను చెరిపేసి, శవానికి కుట్లువేసి ఆయన మరణానికి కారణం గుండెపోటు అని ప్రచారం చేసిన జగన్నాటక సూత్రధారులకు, మెడికల్ కాలేజీలు కట్టకుండానే కట్టినట్లు ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? జగన్ రెడ్డి ఎన్ని అబద్దాలు స్టోరీలు చెప్పిన మరోసారి నమ్మడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే

ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలి. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ కు సున్నామార్కులు వస్తాయి. తన శాఖలో సక్రమంగా పనిచేయలేని లోకేష్ అన్ని శాఖలను సంస్కరించాలని కుతూహలపడతాడు.

- మంచినీళ్లవ్వకుండా విలాసాలకు మంచినీళ్లలా ఖర్చు..

**తాడేపల్లి: అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**

గిరిజన బిడ్డల మరణాలు కచ్చితంగా ప్రభుత్వ హత్యలే. ఒకే ఒక వసతి గృహం నుంచి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో దాదాపు 135 మంది ఆసుపత్రికి వెళ్లారు. వారిలో నుంచి దాదాపు 25 మందికి పచ్చకామెర్లు ఉన్నట్లు తేలింది. దీనికి కారణం ఆ హాస్టల్ లో ఆర్వో ప్లాంట్ నిర్వహించకుండా, సురక్షిత మంచినీటిని అందించలేకపోవడమే కారణం. చివరికి చిన్నపిల్లలకు మంచినీళ్లు కూడా అందించలేని ఈ చేతకాని ప్రభుత్వం... గొప్పలు చెప్పడానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని సభలు పెట్టడానికి, వందలసార్లు హైదరాబాద్ కు స్పెషల్ ఫ్లైట్లలో తిరగడానికి మాత్రం విచ్చలవిడిగా ఖర్చుచేస్తోంది. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కొలుకుల స్కూళ్లో, పుల్లలచెరువు స్కూళ్లో ఉపాధ్యాయులు లేరు. 170 మంది ఉపాధ్యాయులు వెళ్లిపోతే.. 26 మంది మాత్రమే వచ్చారని విద్యాశాఖ అధికారులకు చెప్పాను. అయినా స్పందన లేదు. లోకేష్ శాఖలో నాణ్యమైన విద్య లేదు, నాణ్యమైన వసతీ లేదు. చివరకు నాణ్యమైన భోజనం కూడా అందివ్వలేని అసమర్థ మంత్రిగా లోకేష్ నిలబడ్డం ఖాయం. 611 మంది చదువుతున్న స్కూళ్లో మంచినీళ్ల ఆర్వో ప్లాంట్ నిర్వహణకు ప్రభుత్వం వద్ద డబ్బులేదా? ఈ డబ్బంతా ఎటు పోతుంది. కూటమి ప్రభుత్వం తెచ్చిన రూ.2.11 లక్షల కోట్ల డబ్బంతా ఎవడి జేబులోకి పోయింది. దోచుకున్న మద్యం డబ్బు ఎటు పోతుంది.

- వీధుల్లో వరదలా మద్యం- ఆదాయం మాత్రం టీడీపీ నేతల జేబుల్లో..

ఇవాళ ఇబ్రహీంపట్నంలో కూడా నకిలీ మద్యం రాకెట్ పట్టుబడింది. అతను కూడా తెలుగుదేశం పార్టీ నాయకుడే. రోడ్ల మీద, వీధుల్లో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతుంది.. రాష్ట్ర ఖజానాకు మాత్రం ఆదాయం రావడం లేదని ఆరా తీస్తే... చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో బయటపడ్డ నకిలీ మద్యమే అసలు కారణం. ఇవాళ మద్యం దుకాణాల్లో అమ్ముతున్న ప్రతీ మూడు సీసాల్లో ఒకటి నకిలీ మద్యం సీసాయే. నకిలీ మద్యం తాగి వందల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. కల్తీ భోజనం తిని వందలాది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది కచ్చితంగా మారాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ స్కూళ్లలో వసతుల కోసం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నారా లోకేష్ కు హితవు పలుకున్నాం. చాతగాని, చేవలేని ఎంత మంది నాయకులున్నా.. సమర్థత గలిగిన వైయస్.జగన్ నాయకత్వం కాలిగోటికి సరిపోరు అన్న విధంగా కూటమి పాలన సాగుతోంది. వైయస్.జగన్ ఒంటరిగా 151 సీట్లు గెలిచి, ఎక్కడా ఏ రకమైన రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రతి గ్రామంలో నూతన భవనాలను నిర్మించి, నూతన వ్యవస్థలను నెలకొల్పారు. 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకొస్తే. .వాటిని కూడా కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పెడుతోంది. వ్యవస్థల్లోకి ప్రైవేటు వ్యక్తులు వస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఇవాళ విద్యాశాఖను చూస్తే ఇట్టే అర్థం అవుతుంది. విద్యాశాఖలో ప్రైవేటు వ్యవస్థ ఉండడం వల్ల ఏ విధంగా ప్రభుత్వవిద్యావ్యవస్థ నాశనం అవుతుందో.. అదే విధంగా వైద్య వ్యవస్థ కూడా అలాగే మారబోతుందని వైయస్‌ఆర్‌సీపీ పదే పదే గళం వినిపిస్తుంది.

- చంద్రబాబు పాలనలో నీరుగారుతున్న వ్యవస్థలు..

చివరగా 40 ఏళ్ల అనుభవం కలిగిన నాయకుడు అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి చేతిలో ఉన్న ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఒక్కొక్కటిగా నీరుగారిపోతున్నాయి. 40 ఏళ్ల అనుభవం ఉన్న ముఖ్యమంత్రి

ఈ రాష్ట్రంలో కొత్తగా తీసుకొచ్చిన వ్యవస్థలు ఏదైనా ఉన్నాయంటే.. నకిలీ మద్యాన్ని భారీ ఎత్తున తయారు చేసే ఫ్యాక్టరీలే తప్ప.. ఒక్కటంటే ఒక్కటి కూడా ఈ రాష్ట్ర భవిష్యత్తు




కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబుకు లేనే లేదు అని తాటిపర్తి చంద్రశేఖర్ తేల్చి చెప్పారు.

- విలేకరుల ప్రశ్నకు బదులిస్తూ...

ప్రకాశం జిల్లాలో చీమకుర్తి, బల్లికురవ ప్రాంతాలలో గ్రానైట్ క్వారీలున్నాయి. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీనరేజీ వసూళ్లుకు మంచి విధానం తెస్తే మాపై విషం కక్కారు. ఇవాళ కూటమి ప్రభుత్వం సీనరీ వసూళ్లు చేసే బాధ్యతను ఏ ఎం ఆర్ అనే ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించింది. ఈ సంస్థ ప్రతీ రోడ్డులోనూ చెక్ పోస్టులు పెట్టి, ఏ మట్టి ట్రాక్టర్, ఇసుక లారీ, మట్టి బండి వెళ్లినా వాళ్లకు కప్పం కట్టాల్సిందే. వీళ్ల పేమెంట్ చేసేది రెండేళ్లలో రూ.1135 కోట్లు అని వాళ్ల కరపత్రిక ఈనాడులో రాశారు. అందులోనే గత ఏడాది సీనరేజ్ రూ.450 కోట్లు అని రాశారు. అలాంటప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన అవసరం ఏంటి ? ఒక కంకర లారీ లోడ్ కు రూ.5010 చెల్లించాలి. ఈ విధంగా దాదాపు రూ.6 కోట్లు ఒక రోజుకు వసూలు చేస్తున్నారు. వారికి ఏడాదికి వస్తున్న ఆదాయం ఎంత? వారు కడుతున్న అమౌంట్ ఎంత ? గతంలో ఎవరైనా ఇంటికి మట్టి తోలుకుంటే డబ్బులు కట్టాల్సిన పనిలేదు. ఇవాళ ఏ ఎం ఆర్ సంస్థకు మాత్రం కప్పం కట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## ఆంక్షలతో వైయస్ జగన్ పర్యటనను అడ్డుకోవడం సరికాదు

**విశాఖ: అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**

ఈనెల తొమ్మిదిన వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్(%ూ జీుస్త్రుఱ%) విశాఖ పర్యటనను ఆంక్షల పేరుతో పోలీసులు అడ్డుకోవడం సరికాదని అనకాపల్లి జిల్లా వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైయస్ జగన్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులకు రూట్‌మ్యాప్ ఇచ్చామని ఆయన తెలిపారు. అనుమతి కోసం పోలీసులకు దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..%-%వైయస్ జగన్ పర్యటనను ఎంత



అడ్డుకుంటే అంత ఎక్కువ మంది జనాలు వస్తారు. ప్రతి చిన్న విషయానికి అనుమతులు కావాలంటున్నారు. అన్ని అనుమతులకు దరఖాస్తు చేశాం, పోలీసులు సహకరిస్తే మేము వాళ్లకి సహకరిస్తాం. లేదంటే వైయస్ జగన్ పర్యటన ఉప్పెనెల సాగుతుంది. ఎంతమంది ప్రజలు వస్తారు ఎన్ని కార్లు వస్తాయి వంటి అంశాలు ముందుగానే చెప్పమంటున్నారు. దేశం మొత్తం మీద వైయస్ జగన్ ఒక మాస్ లీడర్..వైయస్ జగన్ పర్యటనకు వచ్చే ప్రజలు గురించి లెక్క ముందే చెప్పమంటే ఎలా అని గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు.

## వైయస్ జగన్‌ను కలిసిన కాకినాడ మత్స్యకారులు

**తాడేపల్లి: అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**

బోటు కొనుక్కోవడానికి కన్యాకుమారి వెళ్లి, బోటుతో సహా తిరిగి వస్తుండగా, తమ జలాల్లోకి ప్రవేశించారంటూ కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులను శ్రీలంక కోస్టుగార్డు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో బోటులో చేపలు కూడా లేనప్పటికీ, వారిని శ్రీలంక కోర్టులో ప్రవేశపెట్టడంతో జైలుకు పంపారు. విషయాన్ని ఇక్కడ తమ వారికి తెలియజేయడంతో, వైయస్‌ఆర్‌సీపీ నాయకుడు, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ఇక్కడి అధికారులకు పూర్తి వివరాలు చెప్పి, శ్రీలంక అధికారులకు సమాచారం పంపించారు. దీంతో 54 రోజుల తర్వాత కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు శ్రీలంక జైలు నుంచి విడుదలయ్యారు.

శ్రీలంక జైలు నుంచి తమ విడుదలకు చొరవ చూపించిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వారు, మంగళవారంవైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన మత్స్యకారులు పంతాడ బ్రహ్మానందం, పి. శ్రీను.. తాము శ్రీలంక చెర నుంచి వైయస్సార్‌సీపీ చొరవ వల్లే బయటపడినట్లు చెప్పారు. వైయస్‌ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.చక్రవర్తి, కృష్ణా జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు కోలా హరికృష్ణ తదితరులు వైయస్



జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం

**మంగళగిరి అక్టోబర్ 7 ( లక్ష్యం న్యూస్ )**

"కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు" అన్న కవి హృదయానికి అద్దం పట్టేలా,పరమ కిరాతకుడైన రత్నాకరుడే నారద మహర్షి ఉపదేశం చే మహా జ్ఞానై,ఆపై గొప్ప ఇతిహాస గ్రంధమైన రామాయణాన్ని రచించి, వాల్మీకి మహర్షిగా ప్రపంచ ఖ్యాతి గడించారని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. అక్టోబర్-7 వాల్మీకి జయంతి సందర్భంగా,స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుంటూ, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ ,అట్టడుగు వర్గాలకు చెందిన బోయ కులంలో కౌశిక-సుమతి దంపతులకు ఇదే రోజున మహర్షి వాల్మీకి జన్మించారన్నారు. తొలుత పక్షులను-జంతువులను వేటాడుతూ,ఆపై దారిదోపిడీలు- దొమ్మీలు చేస్తూ క్రూరమైన ప్రవర్తన కలిగి ఉండేవాడన్నారు. నారద మహర్షి ఉపదేశించిన "నీ పాపములకు నీ భార్య-బిడ్డలు బాధ్యత వహిస్తారేమో తెలుసుకు రమ్మనగా",కుటుంబ సభ్యులందరూ భార్యతో సహా "మేము బాధ్యత వహించ మనడం"తో జ్ఞానోదయమైన రత్నాకరుడే, నారదుని




ప్రబోధం చే మహా జ్ఞాని అయి,ఆపై గాయత్రీ దేవి వరప్రసాధితుడై,మూల రామాయణాన్ని రచించాడన్నారు. నారదుని మంత్రోపదేశమైన రామ నామాన్ని స్మరిస్తూ, పుట్టలు పెరిగిపోయేలా తపస్సు చేయడంతో,వాల్మీకి మహర్షిగా పేరు స్థిరపడిందన్నారు. సంస్కృత భాషలో పేరెన్నిక గన్న కవిగా,సంస్కృత భాషకు ఆదికవిగా, శ్లోక రచనా ప్రక్రియకు ఆధ్యుడుగా వాల్మీకి ప్రసిద్ధి చెందార న్నారు. రాముడి నుండి సీత విడిపోయి అరణ్యవాసం చేయాల్సి వస్తే,మహర్షి వాల్మీకి ఆమెకు ఆశ్రయమిచ్చి, ఇద్దరు కుమారులకు జన్మనిచ్చేలా,వారికి మంచి విద్యాబుద్ధులు అబ్బేలా సహాయకారిగా సేవలందించార న్నారు. శ్రీరామచంద్రమూర్తి జీవించిన పురాణ కాలంలోనే వాల్మీకి జీవించి ఉండి,సీతామాతకు సహాయకారిగా ఉంటూ,ఉత్తర రామాయణ రచనను వారు పరిసమాప్తం చేయడం ద్వారా లోక కళ్యాణానికి ఎంతగానో తోడ్పడ్డారన్నారు. వారి పట్టుదల-అకుంఠిత దీక్ష-పాటించిన కఠోర జీవన నియమాలు ఈనాటి ప్రజలందరకు మార్గదర్శనం వహించేలా,ఆదర్శంగా ఆచంద్రార్కం నిలిచిపోతారని శంకరరావు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, కిరణ్,దాన గౌడ్, శివ,సైదా పలువురు బీసీ నాయకులు పాల్గొని, మహర్షి వాల్మీకి కి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం ,8-10-2025

## 10 లక్షల విలువ చేసే ఆభరణాలు చోరీ...

# ధైర్యంగా ఉండండి అంటూ మంత్రి మనోహర్ హామీ


**కొల్లిపర అక్టోబర్ 07 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని తూములూరు గ్రామంలో జరిగినటువంటి 10 లక్షల విలువ చేసే ఆభరణాల చోరీ గురించి తెలుసుకున్న మంత్రి మనోహర్ ఈరోజు తోములూరు గ్రామంలో పర్యటించి పిల్లల వివాహాల కోసం దాచుకున్న సొమ్ము బంగారు నగలు, దొంగలించబడిన మాటూరు మధుసూదన్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని మంత్రి ఓదార్చి దొంగను పోలీసులు గుర్తించారని నూరు శాతం న్యాయం జరుగుతుందని మంత్రి భరోసా కల్పించారు. దొంగతనం జరిగిన తీరు, పోగొట్టుకున్న వస్తువుల వివరాలను ఆయన అడిగి తెలుసుకొని, కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు గారితో మాట్లాడుతూ బాధితులకు వారి ఆభరణాలను, నగదును దోచుకున్నటువంటి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకొని బాధితులకు అందించాలని తెలియపరిచారు. స్థానిక పరిసర ప్రాంత గ్రామ ప్రజలతో మంత్రి మాట్లాడుతూ ఇటువంటి దొంగతనములు తరచుగా సమీపిస్తున్నాయి కనుక మీరు మీ ఇళ్లల్లో ఉన్నటువంటి నగదు, ఆభరణాలు తగు భద్రతలో ఉంచుకోవాలని కోరారు. అంతకుముందు పోలీసు వారు హెచ్చరించినట్లుగా మీరు మీ ఇళ్లకు సిసిటీవీ కెమెరాలను బిగించుకున్నట్లయితే ఇటువంటి దొంగతనాలను అరికట్టవచ్చు అని అన్నారు. అలాగే చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఇటువంటి దొంగతనాలు మరలా జరక్కుండా పోలీసు వారు తగు చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని మంత్రిగారు హెచ్చరించారు.



# వాల్మీకుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్


వాల్మీకీ మహర్షి జయంతి వేడుకల్లో జొన్నలగడ్డ

సత్తెనపల్లి,అక్టోబర్ 7(లక్ష్యం న్యూస్): వాల్మీకులు కొన్ని ప్రాంతాల్లో ఎస్టీలుగా మరికొన్ని ప్రాంతాల్లో బీసీలుగా ఉన్నారని ఇప్పుడున్న ఎస్టీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీరిని అన్నీ ప్రాంతాల్లో ఎస్టీలుగా చలామణి అయ్యేలా ప్రభుత్వం దృష్టి సారించాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో వాల్మీకి నగర్ లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు.. రాయలసీమ ప్రాంతంలో వీరు ఎస్టీలు,కోస్తా ఆంధ్రాలో బీసీలని దీర్ఘకాలికంగా నెలకొన్న ఈ సమస్యపై అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వాల్మీకీ జయంతి రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఆయన కోరారు. వివాహ శుభకార్యాల సమయంలో వారు ఇబ్బంది పడకుండా వారుండే ప్రాంతాల్లో సామాజిక భవనాలు నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన వాల్మీకి మహర్షి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహంకాళి వెంకట్రావ్, వెంకట్రామయ్య, కొరబండి రాబర్ట్, షేక్ సుభాని, డీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎమ్మెల్యే అరవింద్ బాబు, కలెక్టర్ కృత్తిక శుక్లా





**నరసరావుపేట అక్టోబర్ 07 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట లోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిండ్ బాబు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, డిఆర్ఓ మురళీ,ఎంఏఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల రామా శేషగిరిరావు,ఏపీ బీసీ సంక్షేమ సంఘం బాదుగున్నల శ్రీను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ముప్పన వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘ నాయకులు,బీసీ నాయకులు కూటమి ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. కోటప్పకొండదగ్గర అన్ని కులాలకు సత్రాలున్నాయని,వాల్మీకి కులానికి కూడా సత్రానికి స్థలం కేటాయించాలని నేతలు కోరారు.

# యానాం ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ గళం

## - ఓటు చోరీకి వ్యతిరేకంగా గడ్డి చోడ బారి కాండిల్ ర్యాలీ

## - ఎపిసిసి ఓబిసి స్టేట్ చైర్మన్ శౌంరి నాగరాజు

**పాండిచ్చేరి , ( లక్ష్యం న్యూస్ )**

పాండిచ్చేరి ఎంపీ, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వి. వైథిలింగం గారి ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ ఓబీసీ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ శౌంరి నాగరాజు గారు యానాం పర్యటనలో పాల్గొన్నారు. దినేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో యానాం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా వరద ముప్పు ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.వైథిలింగం గారు మరియు నాగరాజు గారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే దిశగా చర్చించారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని యానాం ప్రజల ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా స్వరం కాంగ్రెస్ ద్వారానే వినిపించగలమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా యానాం కాంగ్రెస్ కార్యాలయం నుండి మీటింగ్ హాల్ వరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా గడ్డి చోడ కాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో వందలాది మంది కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. "దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. ఓటు హక్కు పవిత్రమైనది – దానిని చోరీ చేసే శక్తులపై



కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పోరాడుతుంది," అని శౌంరి నాగరాజు గారు పేర్కొన్నారు.నాగరాజు గారు మాట్లాడుతూ, "యానాం అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని వైథిలింగం గారు ఎంతో అనుభవజ్ఞుడైన నాయకుడు. ఆయన నాయకత్వంలో యానాం మరింత అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని విశ్వసిస్తున్నాము. రాహుల్ గాంధీ గారి ఆలోచనలు, ప్రజల పట్ల ప్రేమ, యువత పట్ల నమ్మకం యానాం భవిష్యత్తుకు బలమైన మార్గదర్శకం అవుతుంది," అన్నారు.అదేవిధంగా, ప్రస్తుతం ప్రజలకు ఎదురవుతున్న ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక అసమానత వంటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మరియు స్థానిక పరిపాలన విఫలమైందని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ప్రజల మధ్యకు వెళ్లి వారి విన్నపాలను వినిపిస్తూ, తగిన చర్యలు తీసుకునే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.అంతిమంగా, కాంగ్రెస్ పార్టీ వైథిలింగం గారి నాయకత్వంలో యానాం ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తారని తెలిపారు.




నివాళులర్పిస్తున్న కన్నా..

# కేతావత్ శంకర్ నాయక్ కు నివాళులర్పించిన కన్నా

**సత్తెనపల్లి,అక్టోబర్ 7(లక్ష్యం న్యూస్):**
సత్తెనపల్లి పట్టణం 3వ వార్డు నందు పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మరణించిన వార్త తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## 9 మందికి రూ.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట మండలం కె. అగ్రహారం గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 2,00,000/– (రెండు లక్షల రూపాయల) విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఈరోజు శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు స్వయంగా తమ నివాసంలో అందజేశారు.ఇటీవల అనారోగ్యానికి గురైన వీరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం భారీ వైద్య ఖర్చులు భరించలేక ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లేఖ ఆధారంగా ప్రభుత్వం తక్షణం స్పందించి నిధులు మంజూరు చేసింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఇలాంటి సహాయనిధులు అవసరమైన ప్రతి బాధితుడికి చేరేలా కృషి చేస్తాం" అన్నారు.గ్రామస్తులు మరియు లబ్ధిదారులు ఈ సహాయానికి ధన్యవాదాలు తెలుపుతూ, తమ కష్టసమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండ్ల కృష్ణారావు, అనుమాల వేదాద్రి, గంగరాజు, అయ్యప్ప, ఆవుల సాయి, బొడ్డు జయ, కారుపాటి వినోద్, షేక్ ఆల్పైదా లు పాల్గొన్నారు

## భారత ప్రధాన న్యాయమూర్తి బి ఆర్.గవాయ్ పై దాడికి యత్నించిన రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలి

**– దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు**



**నరసరావుపేట అక్టోబర్ 07 (లక్ష్యం న్యూస్)::**
భారత సుప్రీం కోర్టులో జరిగిన ఘటన లో లాయర్ రాకేష్ కిషోర్ సీజేఐ బీ.ఆర్.గవాయ్ పై షూ విసిరేందుకు ప్రయత్నం చేయడం భారత రాజ్యాంగంపై దాడికి ప్రయత్నించడమేనని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు.నరసరావుపేట లోని డి బి హెచ్ పి యస్ రాష్ట్ర కార్యాలయం లో జరిగిన సమావేశంలో గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన సంచలన ఘటన లోని నిందితునిపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ కుమార్ డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడైన లాయర్ రాకేష్ కిషోర్ అనే వ్యక్తి భారత రాజ్యాంగంలో పొందుపరచిన హక్కుల పరిరక్షణకు కృషి చెయ్యాల్సిన న్యాయవాద వృత్తి లో పనిచేస్తూ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై షూ విసిరేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని ఈ ఘటన కోర్టు విచారణ సమయంలో జరిగిందని ఘటన జరిగిన వెంటనే భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకుని ఢిల్లీ పోలీసులకు అప్పగించారని సనాతన ధర్మానికి సంబంధించిన అంశంపై వారికి అనుకూలంగా సిజెఐ బి ఆర్ గవాయ్ తీర్పు ఇవ్వలేదనే అక్కసుతో భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు లో న్యాయమూర్తి గవాయ్ పై రాకేష్ కిషోర్ దాడికి యత్నించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని సుప్రీం కోర్టు న్యాయమూర్తి పరిస్థితి ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటో ప్రజలకు అర్థం అవుతుందని నిందితునిపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## గుడిమెట్ల గ్రామంలో SK నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం







మంగళవారం నాడు నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో కూటమి నేతలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు మరియు స్థానికులతో కలసి %ాఖ% నూతన వాటర్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్లాంట్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతిపాటి వెంకట కుమారి.



**యద్లపాడు అక్టోబర్ 7 లక్ష్యం న్యూస్**
మండలం లోని కారుచోల గ్రామానికి చెందిన షేక్ అలీ అక్బర్ కుమారుని రిసెప్షన్ (వలీమా)వేడుకకుమాజీమంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారిహాజరై, నూతన వధూవరులు అబ్దుల్ సలాం – నూర్ ఎ చష్మి లను ఆశీర్వదించరు. ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షులు, విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కామినేనిసాయిబాబా, మద్దూరివీరారెడ్డి,సయ్యద్ అబ్దుల్ మునఫ్,వీరాంజనేయులు, బోడ, సద్దాం, షేక్ గౌస్, వెంకట కోటయ్య, కరీముల్లా,మస్తాన్ రావుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లు రద్దు కు దేశవ్యాప్త పోరాటం




**గుంటూరు అక్టోబర్ 7 లక్ష్యం ప్రతినిధి**

రాజకీయ కుట్రతో చేసిన ఎస్సీ వర్గీకరణను దేశవ్యాప్తంగా ఉద్యమించి అడ్డుకుంటామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ . ఎస్ రత్నాకర్ హెచ్చరించారు. దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నాయని అన్నారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణను చేశారని మండిపడ్డారు.మంగళవారం మాల మహానాడు నేతలు వీరాస్వామి స్టాలిన్ తదితరులతో కలిసి అరండల్ పేట గీత రేజర్సీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకు ,రాజకీయ పార్టీలు కొన్ని రాజకీయ స్వార్థంతోకుట్రపనీ ఎస్సీ వర్గీకరణకు పూనుకున్నాయని అన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సైతం, విభజించు పాలించు అనే పద్ధతిన దళితుల్లో చీలికలు తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు వర్గీకరణ చేశారన్నారు. అయితే సామాజికంగా గాని, న్యాయ పరంగా గాని, చట్టపరంగా గాని వర్గీకరణ చల్లదని రత్నాకర్ ఉదహరించారు. ఎస్సీల్లోని వర్గాలు అన్నిటికీ మేలు చేయకుండా, అరకొర రిజర్వేషన్లతో ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు రేవంత్ లు షేర్ చేసుకున్నారని విరుచుకుపడ్డారు. మాలల ప్రయోజనాల కోసం, దళితుల ఐక్యత కోసం దేశవ్యాప్తంగా రిజర్వేషన్ల రద్దు అయ్యే వరకు మాల మహానాడు ఉద్యమిస్తుందనిడాక్టర్ రత్నాకర్ వెల్లడించారు.

## కుల గణన తోనే బిసి రిజర్వేషన్ల పెంపు సాధ్యం




**గుంటూరు అక్టోబర్ 7 లక్ష్యం ప్రతినిధి :** ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు, గత స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 16 వేల స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కోల్పోయారు అన్నారు. ప్రస్తుతం జనాభా లెక్కల సేకరణలో కుల గణనను చేర్చాలన్నారు. దాంతో బీసీల జనాభా దామాషా ప్రకారం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలన్నారు. ఉపేక్షిస్తే కూటమి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని రామకృష్ణ హెచ్చరించారు. మంగళవారం కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ చౌక్కా ఏసు రత్నం తో పాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు. కాంగ్రెస్ నేత కుమార్ ,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం రామకృష్ణతో పాటు శంకర్రావు మాట్లాడారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నందున త్వరితంగా కుల గణన చేపట్టి బిసి వర్గాలకు రిజర్వేషన్లు పెంచి, న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు .ఆ దిశగా తాము త్వరలో సీఎం చంద్రబాబును కలుస్తామని, ఉపేక్షిస్తే ఉద్యమిస్తామని శంకర్రావు హెచ్చరించారు.

## సుప్రీం కోర్ట్ జస్టిస్ సి జె ఐ గవయ్ పై దాడికి పాల్పడిన మతోన్మాదిని అరెస్టు చేయాలి




**గుంటూరు అక్టోబర్ 7 లక్ష్యం ప్రతినిది**

సుప్రీం కోర్ట్ జస్టిస్ పై దాడికి కారణమైన ఆర్ఎస్ఎస్ ను నిషేధించాలని సిపిఐ డిమాండ్ చేసింది .వి హెచ్ పి, ఆర్ఎస్ఎస్ లు దేశంలో ప్రజాస్వామ్యాన్ని, న్యాయవ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు, ఉన్మాదులను రెచ్చగొడుతున్నాయని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు .దేశంలో న్యాయవ్యవస్థను తమ గుప్పెట్లోకి పెట్టుకునేందుకు ఆర్ఎస్ఎస్ ,వీహెచ్పీలను బిజెపి ఉసిగొలుపుతుందని ,వెంటనే వాటిని నిషేధించాలని నాగేశ్వరరావు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు సుప్రీం జస్టిస్ పైదాడికి పాల్పడిన మతోన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని, ఉన్మాదులకు తగిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు,పెడచెవిన పెడితే దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమని నాగేశ్వరరావు, అజయ్ కుమార్ హెచ్చరించారు .

## బస్టాండ్ అవరణలో పారిశుధ్య పనులు పర్యవేక్షించిన సి హెచ్ రమణ రావు





**చిలకలూరిపేట అక్టోబర్ 7 లక్ష్యం న్యూస్**

మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు ఆదేశాల మేరకుస్థానిక ఆర్టీసీ బస్టాండ్ అవరణలో పారిశుధ్య పనులు, పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియను మంగళవారం నాడు మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు ఆధ్వర్యంలో చేపట్టరు. ఈ సందర్భంగా ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న బారి వర్షాల కారణంగా బస్టాండ్ అవరణలో ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి దుర్వాసన తో పాటుగా పిచ్చి చెట్లు వేపుగా పెరిగి విష కీటకాలు, దోమలు వృద్ధి చెంది బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అసౌకర్య వాతావరణం నేల కొనడంతో.ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ట్రాక్టర్లు. జెసిబి తో బస్టాండ్ అవరణలో పిచ్చి చెట్లు తొలగించి, పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని.అదే విధముగా వర్షపు నీరు గుంటలలో నిల్వ లేకుండా ఉండేందుకు గుంటలలో డస్ట్ వేసి నింపుతున్నామని పేర్కొన్నారు..

# దళితులను

## చిన్న చూపు చూస్తున్న బిజెపి



**నరసరావుపేట అక్టోబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా లోనీ సిపిఐ ఆఫీసులో దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువాది సుబ్బారావు మాట్లాడుతూ యావత్ భారత దేశంలో ఉన్న దళితులు పైన చిన్నచూపు చూస్తున్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ చెప్పేది నీతులు చేసేది బూతులు ఢిల్లీ నగరంలో సుప్రీంకోర్టు లో ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పైన దాడిని తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నాం ఒక దళితుడు ప్రధాన న్యాయమూర్తి అయ్యాడని వారు నటించిందని మేము తరచూ చెబుతున్నాం సుప్రీంకోర్టులో ఊహించని ఘటన జరిగింది విచారణ సమయంలో సిజెఐ గవాయ్ పై లాయర్ షూ విసిరేందుకు ప్రయత్నించారు కోర్టులో ఆ సమయంలో గందరగోళం నెలకొన్నప్పటికీ ప్రధాన న్యాయమూర్తి ప్రశాంతంగా గౌరవంగా కదలకుండా ఉన్నారు అది నిజమైన నాయకత్వం గవాయ్ ప్రశాంతతను భారత దేశ న్యాయ వ్యవస్థ బలాన్ని చదివించింది ద్వేషం మన సంస్థలని కదిలించడానికి ప్రయత్నించినప్పటికీ దానికి వ్యతిరేకంగా అండగా నిలబడటం అంటే ఇది అని అన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఆనందు, సురేషు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు

## ధ్వంసమైన ట్రాన్స్ఫార్మర్లు

## - రూ.2.50లక్షలు నష్టం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షాలకు పలు విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు ధ్వసంమైనాయి. మాచర్ల పట్టణంలోని రెండు క్యూబిక్ రెండు సాధారణ ట్రాన్స్పార్మర్లు, రూరల్ పరిధిలో రెండు ట్రాన్స్పార్మర్లు, వెల్దుర్తిలో ఒకటి, దుర్గిలో మూడు ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసమైనట్లు విద్యుత్ శాఖ ఏడీఈ రామయ్య తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అవసరమైన చోట వెంటనే ట్రాన్స్పార్మర్లను మార్చినట్లు చెప్పారు. రూ. 2.50లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## మాచర్ల నెహ్రూనగర్

## ఎస్ఎల్ఎఫ్‌కు 'స్వచ్ఛాంధ్ర' అవార్డు




అవార్డు అందుకున్న వారితో మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, కెసిపి జిఎం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ స్లమ్ (ఎస్ఎల్ఎఫ్) ప్రతిష్ఠాత్మక స్వచ్ఛాంధ్ర జిల్లాస్థాయి అవార్డును సాధించింది. హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ, టెర్రస్ గార్డెన్‌లో మొక్కల పెంపకం వంటి పర్యావరణహిత కార్యక్రమాల్లో చూపిన కృషికి ఈ అవార్డు లభించింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబుల చేతుల మీదుగా నెహ్రూనగర్ ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధులు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, "పారిశుద్ధ్యం, హోమ్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెన్ నిర్వహణలో మాచర్ల నెహ్రూనగర్ ఎస్ఎల్ఎఫ్ ఆదర్శంగా నిలిచింది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కెసిపి జీఎం వెంకటరమణ, మెప్మా సీడీఎం, సీఓ అంజలి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నెహ్రూనగర్ ఎస్ఎల్ఎఫ్ సభ్యుల కృషిని అధికారులు అభినందించారు

## బాస్కెట్బాల్ అండర్ 19 బాల బాలికల జట్లు ఎంపిక



**చిలకలూరిపేట అక్టోబర్ 7 లక్ష్యం న్యూస్**

ఏ.ఎం.జీ. పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం బాస్కెట్బాల్ అండర్-19 బాలురు, బాలికల ఉమ్మడి గుంటూరుజిల్లా జట్ల ఎంపిక పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. ఉమ్మడి గుంటూరుజిల్లా ఎస్ఎఫ్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకరరావు పర్యవేక్షణలో పోటీలు సాఫీగా నిర్వహించబడ్డాయి.పాఠశాల హెచ్ఎం కృపాదానం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్యలు పోటీలకు శ్రీకారం చుట్టి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.బాలుర విభాగంలో ఎంపికైన జట్టు సభ్యులు: నాగశరత్, అస్రామ్, ఎం.డి. అబ్దుల్ సమీర్, కె. జయరామ్, యశ్వంత్, యు. హేమంత్రెడ్డి, జి. అంకమ్మరావు, త్రినాథ్, ఎస్. వెంకటరాజేష్, ఎల్. లాకేష్, సీహెచ్. అక్ష, కె. వంశీకృష్ణ.బాలికల విభాగంలో ఎంపికైన జట్టు సభ్యులు: ఇ. ప్రశాంతి శ్రీ చందన, జి. అనితి, జి. మనీష, డి. నేత్ర, పి. పావని, పి. హారిక, బి. శ్రీవల్లి, బి. రష్మి, కె. శ్రావ్య, జి. గౌతమి, పి. జ్యోతి చంద్రిక, పి. అమృతవర్షిణి.ఎంపికైన జట్టును ఎస్ఎఫ్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి పద్మాకరరావు, పీఈటీ బి. శ్రీనివాసరావు, మున్నంగి సుబ్బారావు, కోటిరెడ్డి, నాగిరెడ్డి, రాజులు అభినందించారు.

## చందర్లపాడు మండలంలో 2.5 కోట్ల రూపాయల రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం యన్టీఆర్ జిల్ల చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ ఏటూరు రోడ్డు వద్ద రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాబార్డ్ నిధులతో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టులు చేపట్టబడుతున్నాయి. కూటమి నేతలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .ఈ సందర్భంగా శంకుస్థాపన చేయబడిన రోడ్డు నిర్మాణాల వివరాలు ఇలా ఉన్నాయి, తోట రావులపాడు నుండి చింతలపాడు వరకు 4.25 కిలోమీటర్ల పొడవున సీసీ (సిమెంట్ కాంక్రీట్) మరియు బీటీ (బిట్యూమినస్) రోడ్డు నిర్మాణం చేపట్టబడుతోంది. అలాగే, చందర్లపాడు నుండి పాటింపాడు వరకు 0.65 కిలోమీటర్ల మరో రోడ్డు కూడా ఈ ప్రాజెక్టులో భాగం. ఈ రోడ్లు పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. నాబార్డ్ నిధులతో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్ బడుతున్నమని అన్నారు.

## రామాయణ కావ్యంతో లోక కళ్యాణానికి ఆధ్యులు వాల్మీకి మహర్షి



**గుంటూరు అక్టోబర్ 7 లక్ష్యం ప్రతినిది**

రామాయణ కావ్యం రచించి భారతదేశ వసుదైక కుటుంబానికి నాంది పలికిన మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతోత్సవం జరిగింది. బీసీ సంక్షేమ శాఖ అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ అన్సారియ మాట్లాడారు. క్రీస్తుపూర్వం వాల్మీకి మహర్షి రామాయణ కావ్యాన్ని రచించి తన దేశ ఔన్నత్యానికి, లోక కళ్యాణానికి పాటుపడ్డారన్నారు. ఆయన ఆదర్శ విలువలను నేటి తరాలు అందిపుచ్చుకోవాలని చెప్పారు. వాల్మీకి వర్గీయులతో పాటు వివిధ కులాల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని, ఆయా వర్గాల యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పన ఉంటుందన్నారు. అలాగే ఆయా వర్గాల విద్య ఉన్నతికి, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆన్సరియా ప్రకటించారు.

## తురకపాలెం లో మహిళ మృతి కలకలం

## :.. గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**గుంటూరు అక్టోబర్ 7 లక్ష్యం ప్రతినిది**

గుంటూరు శివారు గ్రామమైన తురకపాలెం లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ యంత్రాంగం ,ప్రత్యేక వైద్య సేవలను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ ఆన్సరియాప్రకటించారు. గ్రామంలో పరిస్థితులపై అతిశయోక్తి ప్రచారం చేయవద్దని మీడియా ,సోషల్ మీడియా కు సూచించారు. మీడియా ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తురకపాలెం గ్రామంలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మహిళ మృతి చెందిన వైనాన్ని ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు నిర్వహినకు ఆదేశాలు జారీ చేశారు. త్రాగునీటి సరఫరా పైన, మురికి కాలువలు, పారిశుధ్య పరిస్థితుల పైన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం గుంటూరులో మీడియాతో మాట్లాడారు .తురక పాలెం గ్రామం పరిస్థితులపై మీడియాలో వస్తున్న ప్రచారంతో, గ్రామంలోకి తినుబండారాలు, కూరగాయలు ,ఇతర సరుకులు విక్రయించేవారు రావడానికి భయపడుతున్నారని, బంధువులు కూడా తమ గ్రామానికి రావడం లేదని, గ్రామస్తులు తనకు విన్నవించి బాధపడ్డట్లు కలెక్టర్ అన్సారియా మీడియాకు వెల్లడించారు. గ్రామం పై అసత్య ,అర్ధసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలని కలెక్టర్ఆన్సరియ సూచించారు.

### మంగళగిరి పట్టణంలో

# ఎల్‌వోసీ చెక్కు అందజేత

**- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితుని కుటుంబ సభ్యులు**

**మంగళగిరి అక్టోబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**



మంగళగిరి బాపణయ్యనగర్‌కు చెందిన వడ్డె శ్రీనివాసరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా రూ. లక్షా 20 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిడ్(ఎల్‌వోసీ) మంజుజైంది. నాయకులు మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బాధితుని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న అనారోగ్య బాధితులకు మంత్రి నారా లోకేష్ సహకారంతో సీఎం సహాయనిధి రూపంలో సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు అధ్యక్షులు తురకా వీర శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శి తోట కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మద్యం తాగి వాహనాలు నడిపిన

# నలుగురిపై కేసు నమోదు




**గిద్దలూరు అక్టోబరు 07 లక్ష్యం ప్రతినిధి**

గిద్దలూరు పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన నలుగురిపై కేసు నమోదు చేశామని అర్బన్ సీఐ సురేష్ తెలిపారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన నలుగురు ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించడంతోపాటు సెల్ ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపిన మరో నలుగురిపై కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవనిసిఐ సురేష్ హెచ్చరించారు.

# వీర జవాన్ కి నివాళులు అర్పించిన

## టిడిపి నేత ముత్తుముల కృష్ణ కిషోర్



**గిద్దలూరు అక్టోబర్ 07 లక్ష్యం ప్రతినిధి**

గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామానికి చెందిన దాసరి చిన్న తిరుమలయ్య (%+.=.జు.ఖీ%) ఆర్మీలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గారు విచారం వ్యక్తం చేశారు. వారి భౌతికాయాన్ని స్వగ్రామానికి చేర్చి మంగళవారం అధికార లాంఛనాలతో అంతక్రియలు నిర్వహించగా కృష్ణ కిషోర్ రెడ్డి జవాన్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. తమ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వారితో పాటు మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పాలుగుళ్ళ హనుమంతారెడ్డి, చిన్న శ్రీనివాసరెడ్డి, ఆర్మీ జవానులు, పోలీస్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించారు..?

# వాల్మీకీ జయంతి కార్యక్రమంలో కన్నా..



**సత్తెనపల్లి,అక్టోబర్ 7(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి పట్టణం 12వ వార్డు నందు రామాయణన్ని మధుర కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# చేతులపరిశుభ్రతతోనేఆరోగ్యం

## జిల్లా మలేరియా అధికారి తలాటంమురళీకృష్ణ సుబ్బరాయణం

**తెనాలి అక్టోబర్07(లక్ష్యంన్యూస్)**

జిల్లా ప్రభుత్వ వైద్యశాలనందు, సాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన ఆశా డే కార్యక్రమం పరిశీలనాధికారిగా జిల్లామలేరియాఅధికారి తలాటం మురళీకృష్ణసుబ్బరాయణం హాజరయ్యారు. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో వివిధ అంశాలపై చర్చించారు.పరిసరాల పరిశుభ్రత చేతుల వలన కలిగే అనర్ధాలు తదితరఅంశాలపై ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు పలు విషయాలు తెలియజేశారు.ముఖ్యంగా ఏదైనా ఆహారం తీసుకోవడానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను ఎలా పరిశు భ్రపరచుకోవాలని ప్రయోగాత్మకంగా తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం మాట్లాడుతూ అపరిశుభ్ర చేతుల వలన నోటి ద్వారా వివిధ రకాల బ్యాక్టీరియా,వైరస్, పరాన్న జీవులు మన శరీరంలోనికి ప్రవేశించి వాంతులు, విరోచనాలు డీసెంట్రీ,డయేరియా, కలరా, టైఫాయిడ్ , వంటి వ్యాధులు రావడానికి కారణమవుతున్నాయని అన్నారు. విద్యార్థి దశ నుంచి పిల్లలకు ఇటువంటి మంచి అలవాటులను అలవర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో పద్మశాలిపేట వైద్యాధికారి డాక్టర్ దివికిషోర్ కుమార్, జిల్లా కుటుంబ సంక్షేమ శాఖ వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని వేముల ప్రియాంక, హాస్టల్ ప్రిన్సిపల్ ఇరుగంటి నిరీక్షణరావు ,సహాయ మలేరియాఅధికారి చిరసాని ప్రభాకరరెడ్డి,తెనాలిపట్టణసబ్ యూనిట్అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి, ఎస్.హెచ్.ఐ. జి.రవికుమార్ , డిపిఎమ్ఓ జంగంశ్యామ్, ఆరోగ్య పర్యవేక్షకులు బండారు మల్లేశ్వర రావు, తిరువీధుల శివరామప్రసాద్, చింతలప్రసన్నపుష్పలత,ఆరోగ్య కార్యకర్తలు మున్నంగిరత్నాకర రావు, సయ్యద్ కరిముల్లా, ఆలావేణుగోపాల రావు,కుంకలకుంటఅంకమ్మ చెన్ను చంద్రమ్మ,ఆశాకార్యకర్త గాదె వెంకటలక్ష్మి, వార్డు హెల్త్ సెక్రెటరీలు,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక విద్యలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం

## - పోస్టర్స్ ను ఆవిష్కరించిన చైర్మన్ వై వి ఆంజనేయులు అధ్యాపక బృందం



**తాడికొండ,అక్టోబర్ 07(లక్ష్యం)**

తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మోతడకలో మంగళవారం చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్మార్ట్ సిటీ ఇంటిలిజెంట్ మెబిలిటీ అనే అంశంపై ఈనెల 17 18 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయిలో సెమినార్ పోస్టర్స్ ను కళాశాల కరస్పాండెంట్ అండ్ కార్యదర్శి వై సుజిత్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావులతో కలిసి ఆవిష్కరించారు.సాంకేతిక విద్యలో భారతీయ భాషలను ప్రోత్సహించడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వాణి పథకంను ప్రారంభించిందని చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ వై.వి ఆంజనేయులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సాంకేతిక విద్యను భారతీయ భాషల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రాంతీయ భాషలలో జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం దీని ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు.ఈ పథకం కింద ఏఐసిటిఈ ఆమోదిత సంస్థలు ప్రాంతీయ భాషలలో సెమినార్లు,సదస్సులు మరియు వర్క్ షాప్ లను నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో డీన్ ఆఫ్ ఎగ్జామ్స్ డాఎం బి.వి.సుబ్బారావు,డీన్ ఆఫ్ ఆర్ అండ్ డి డాక్టర్ పి బాలమురళీకృష్ణ,ప్రోగ్రాం కోఆర్డినేటు డాక్టర్ నాగమల్లేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు రామచంద్ర రావు, సాయి శ్రీనివాస్,కళ్యాణ్ కుమార్, రత్నబాబు తులసి రాణి, శాంతి ప్రియ,శంకర్రావు,నాగ రవి కిరణ్,హనుమత్ నాయక్,శ్రీకాంత్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు నూతన ఆలోచనలను ప్రోత్సహించాలి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అరవింద్ బాబు






**నరసరావు పేట అక్టోబరు 07 (లక్ష్యం న్యూస్)::**

జిల్లాలో మారుతున్న కాలానికి తగ్గట్టు కొత్త ఆలోచనలతో వ్యాపారాలు చేయాలనుకునేవారికి బ్యాంకులు రుణాలు అందించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు శిక్షణతో పాటు రుణాలు మంజూరు చేస్తే అద్భుతాలు సృష్టించగలరన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంక్ స్కీమ్ జిల్లా స్థాయి త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎం.ఎల్.ఏ అరవింద బాబు,జీ.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావులు పాల్గొన్నారు. బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందించే సబ్సిడీలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నెలకు రెండు సార్లు రుణ మేళాలు చేపట్టి రుణ వితరణ చేయాలన్నారు. కౌలు రైతులకు సైతం రుణాలు అందించాలన్నారు. ఈ కార్యకరమంలో ఎల్‌డిఎం కే ఎస్ రామ్ ప్రసాద్, కన్వీనర్ టి. మాధురి, నాబార్డ్ డిడిఎం శరత్ మరియు ఇతర బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు, ఉద్యాన శాఖ అధికారి టి వెంకట్రావు, జిల్లా పరిశ్రమల శాఖ తరపున నవీన్,డి.ఆర్.డి. ఎ, పి.డి ఝాన్సీ రాణి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి వి నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జసాగు ఆదాయంతో పాటు భూసారాన్ని పెంచుతుంది..

## శాస్త్రవేత్త డాక్టర్ పి వి సత్యనారాయణ






**యడ్లపాడు అక్టోబర్ 7 లక్ష్యం న్యూస్**

శనగ పంట కు ముందు పొలంఖాళీగా ఉంచకుండా లాభదాయక పంట గా సజ్జ సాగు రైతుకు ఎంతో ఆదాయాన్ని ఇవ్వడం తోపాటుగా భూసారాన్ని పెంపొందించి రైతుకు దోహదపడుతుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ తెలియజేశారు. మండలంలోని జాలాది గ్రామంలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రంవారిచే నిర్వహించ బడిన క్షేత్రదినోత్సవం మరియు రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ సుమారు 40-50 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో సజ్జ పండించరని, యిప్పుడు రైతులు సజ్జ సాగు చేసి మంచి దిగు బడులు సాధించగలరని అన్నారు. జాలాది గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎ. 89.వి 04 రకంతో ఆశా జనకమైన దిగుబడులు "సాధించే అవకాశం ఉందని రైతులు నిరుపించారని ఉన్నారు. ఈ ప్రాంత పంటల సరళిలో సజ్జ పంట రావడం ఎంతో ఆనందంగా ఉందని పంట ఆరోగ్యం, పశువుల ఆరోగ్యంతో పాటు, మానవ అంశ్యాన్ని కాపాడంటంలో సజ్జ పంట మందుంటుందన్నారు. ఎన్నో పోషణ గుణాలున్న సజ్జ ఈ ప్రాంతంలో సాగు చేయడం - ఎంతో లావదాయకంగా ఉంటుందని అన్నారు.విస్తరణ సంచాలకులు డా? జి. శివనారాయణ మాట్లాడుతూ వ్యవసాయంలో యువత ముందు రావాలని ఆకాంక్షించారు. వ్యవసాయ యాంత్రికరణ, నూతన వంగడాల సాగు ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉండటం తో పాటు కొంతసులువుగా ఉంటుందన్నారు . కాబట్టి యువత వ్యవసాయంలోకి రావటం ద్వార వ్యవసాయాన్ని వాణిజ్య దిశగా తీసుకొని వెళ్ళవచని ఆకాంక్షించారు.సహపరిశోధన సంచాలకులు డా ? ఎన్ వి ఎస్ ఎస్ దుర్గాప్రసాద్ మట్లడుతూ మన కృష్ణా జోన్ పరిధిలో సజ్జ పంట సాగు చేయ డం ద్వారా రైతులుఏంతో లాభ దాయికంగా ఉండటం తోపాటు భూసారాన్ని పరిరక్షించ వచ్చని తెలియ జేశారు.సజ్జ పంట రకం %ూదీఎ% 04 రకాన్ని సాగు చేసిన జాలాది గ్రామరైతు మాను కొండ శ్రీనివాసరావు మాట్లాడుతు ఈ పంట ఎంతో ఆశాజనకంగా ఉందని దాదపు 15-18 కింటోళ్ళ దిగుబడి ఎకరానికి వచ్చేలా ఉందని దాదాపు 25 వేల నికర ఆదాయం వస్తుందని అన్నారు.చిరుధాన్యాలు ప్రధాన శాస్త్రవేత్త డా? సి.వి. చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతు ఏబీవీ 04 రకంమంచి ఫలితాలనిస్తున్నదని తెలియజేశారు.సజ్జ పంటను సంవత్సరం పొడవునా వేసు కొనవచ్చని పంట కోత సమయ%శీ% లో వర్షాలు లేకుండా చూసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్ర మంలో నరసరావుపేట ఏడిఏ కే వి శ్రీనివాసరావు పల్నాడు డి ఆర్ సి సి డా! అమలకుమారిబేయర్ కంపెనీ టీబీమ్ శ్రావణ సుధ, కోరమాడల్ కంపెని నుంచిఅగ్రానమిస్ట్ ఎస్.కె. రఖాక్, భారతా సీడ్స్ నుండి ఆర్ బి ఎం వెంకట సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, బాపట్ల వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ అవగాహన కృషి అనుభవ పథకం కింద్ర పల్నాడు జిల్లా వచ్చిన 31 మంది విద్యార్థినులు, అభ్యుదయ రైతులు రైతులు దుర్ల శంకరరావు, నిమ్మల శంకరరావు, పోపూరి శివరామ కృష్ణ, గంట రమేష్, కల్లూరి రామారావు, ముద్దన పున్నారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాని నర్సరావుపేట ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాఎఎం. నగేష్, శాస్త్ర వేత్త పి.వి. సత్యపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# దీపావళి పండుగ సందర్భంగాబియ్యం పంపిణీ..

## పారేపల్లి సాయిబాబు



నందిగామలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ శ్రామికులు 20 కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబ మసూరి బియ్యం ఉచిత పంపిణీపారేపల్లి సాయిబాబు నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ గారిని స్మరించుకుంటూ... వారి భార్య పద్మావతి కుమారులు పోలిశెట్టి వెంకటరావు,పోలిశెట్టి ఉపేంద్ర,పోలిశెట్టి సురేష్ గార్ల సహకారంతో ఈరోజు పంపిణీ జరిగింది ఆర్యవైశ్య సంఘం నందిగామ ప్రముఖుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువ నాయకుడు డోగుపర్తి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం

# మద్యం షాప్ లు తనిఖీ లు



జిల్లాలో నకిలీ మద్యం వెలుగు చూసిన నేపథ్యంలో కంచికచర్ల పట్టణంలోని మద్యం షాపుల్లో విస్తృత తనిఖీ చేసిన...- ఎక్సైజ్ సీఐ కంచికచర్ల, వీరులపాడు మండలం పరిధిలోని మద్యం దుకాణాలపై మంగళవారం నుంచి సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కంచికచర్ల ఎక్సైజ్ సీఐ అ(శ పున్నిషా బేగం...వీరులపాడు మండలంలోని శరవణ భవ, లక్ష్మీ గణేష్, వెల్లంకిలో రాయల్ వైన్స్, కంచికచర్ల మండల పరిధిలోని 5 షాపులు తనిఖీలు చేశారు...., కూల్ డ్రింక్, కిరాణా షాపుల్లో సైతం తన సిబ్బందితో తనిఖీ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తెలిపారు..

## కమిషనర్ అలిమ్ భాషా, డాక్టర్ అనూష లకు సత్కారం...





**మంగళగిరి అక్టోబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ప్రభుత్వం వివిధ కేటగిరీలలో అందజేసిన స్వచ్ఛ ఆంధ్ర- 2025 అవార్డులలో మంగళగిరి పట్టణంలో ఎంటీఎంసీ తరపున రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ ఎంటీఎంసీ గా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా అందుకున్న కమిషనర్ అలిమ్ భాషా, ఇందిరా నగర్ యూపీహెచ్సీ తరుపున జిల్లాస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ హాస్పిటల్ గా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదగా అవార్డు అందుకున్న డాక్టర్ పీ అనూష లను టీడీపీ నాయకులు మంగళవారం వారిని వేర్వేరుగా కలసి సన్మానించారు. ఏంటీఎంసీ కార్యాలయంలో అవార్డు అందుకున్న కమిషనర్ అలిమ్ భాషా ను పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, నాయకులు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంతరం గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో అవార్డు అందుకున్న హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష ను కూడా అన్నే చంద్రశేఖర్, నాయకులు కలసి ఆమెను శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడారు. ఏంటీఎంసీ పరిధిలో మురికివాడలు అధికంగా ఉన్నాయని వాటిని అధిగమించి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో విశేషంగా కృషి చేసి అవార్డు అందుకున్న అలిమ్ భాషా సేవలు అభినందనీయమన్నారు. అదేవిధంగా ఇందిరా నగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ గా సర్వీసులోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల లోనే హెల్త్ సెంటర్ ను జాతీయస్థాయిలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్ రావడానికి కృషి చేయడంతో పాటు ఆస్పటల్ పరిశుభ్రతంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుతో పాటు మూడేళ్లలో ముగ్గురు కలెక్టర్లు చేతుల మీదుగా అవార్డుల అందుకున్న డాక్టర్ అనూష సేవలు, కృషికి నిదర్శనమన్నారు. కమిషనర్ ఆలిం భాషా, డాక్టర్ అనూష లకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని అన్నే ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాలలో టీడీపీ నాయకులు అన్నే నంద కిషోర్, బోయపాటి రమేష్, రంగిశెట్టి పెద్దబ్బాయి, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏవీ రమణకు దేశం తమ్ముళ్ళు సత్కారం



**మంగళగిరి అక్టోబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద నూతనంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులైన ఏవీ రమణను మంగళవారం మంగళగిరికి చెందిన దేశం తమ్ముళ్లు కలసి సత్కరించారు. ఏవీ రమణను నాయకులు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి రమణ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. నాడు హైదరాబాదు పార్టీ కార్యాలయంలో, నేడు అమరావతి రాజధాని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యక్రమాల కోఆర్డినేటర్ గా సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి కూడా ఆయన సేవలు ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు. కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి విన్నకోట శ్రీనివాసరావు, టీడీపి బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చీకుల వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు మల్లాది శ్రీనివాస్, ఆళ్ల శ్రీనివాసరావు, షేక్ ఇంతియాజ్, సాహెషా తదితరులు రమణను సత్కరించిన వారిలో ఉన్నారు.

# పి.ఆర్.యస్.ఐ విశాఖపట్నం చాప్టర్ వైస్ చైర్మన్ గా కె బంగార్రాజు నియామకం





కె బంగార్రాజు ను సత్కరిస్తున్న PRSI చైర్మన్, మరియు కార్య వర్గ సభ్యులు.

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి**

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ విశాఖపట్నం చాప్టర్ ) వైస్ చైర్మన్ గా శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్ - పి ఆర్ గా విధులు నిర్వహిస్తున్న కె.బంగార్రాజు ను ఎన్నుకొన్నారు. నిన్న సాయంత్రం విశాఖ నగరంలో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా (విశాఖపట్నం చాప్టర్ ) వార్షిక సాధారణ సమావేశములో 2025 - 27 సంవత్సరాల నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికల్లో ఎమ్.కే.ఎల్.ఎన్ నరసింహ మూర్తి ని (హెచ్.పి.సి.ఎల్) చైర్మన్ గా రెండవ సారి ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికలకు కే.రామారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పి.ఆర్.ఎస్.ఐ కార్య వర్గ సభ్యులు వైస్ చైర్మన్ కె.బంగార్రాజు ను ఘనముగా సన్మానించారు . ఈ సందర్భము గా బంగార్రాజు మాట్లాడుతూ ఎక్కువ సభ్యులను ఈ చాప్టర్ లో నమోదు చేయడం ద్వారా వైజాగ్ చాప్టర్ ని మరింత బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. పారిశ్రామిక ప్రాంతమైన విశాఖ నగరంలో అనేక పరిశ్రమలు, ఆసుపత్రి , సంస్థల్లో పనిచేస్తున్న ప్రజా సంబంధాల అధికారులు ఈ చాప్టర్లో చేరి పి.ఆర్.ఎస్.ఐ ని మరింత బలోపేతం చేయాలనీ కోరారు. పి.ఆర్.ఎస్.ఐ జాతీయ చైర్మన్ డాక్టర్ అజిత్ పాథక్, డాక్టర్ పి.ఎల్.కే మూర్తి సెక్రటరీ జనరల్ నూతన కార్య వర్గానికి అభినందనలు తెలియచేసారు.సీనియర్ కార్య వర్గ సభ్యులైన చెరువు రామకోటయ్య చాప్టర్ బలోపేతానికి అనేక సూచనలు చేసి నూతన కార్య వర్గానికి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో చాప్టర్ సభ్యులు శ్రీమతి అను, శ్రీమతి మణిమాల, ప్రకాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా ఆర్.పి శర్మ ( విశాఖ ) వైస్ చైర్మన్ గా, ఏ.గోవిందరావు (విశాఖ డెయిరీ) కార్యదర్శి గా నరసింహం (గీతం యూనివర్సిటీ పి.ఆర్.ఓ) ట్రెజరర్ గా నాగేశ్వర్ రావు (జీవీఎంసీ అసిస్టెంట్ పి.ఆర్.ఓ ) , వై. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా ఎన్నుకోవడం జరిగినది .

## నూతన వధువరులను ఆశీర్వాదించిన మర్రి రాజశేఖర్..



**యడ్లపాడుఅక్టోబర్ 7(లక్ష్యం న్యూస్)**

మండలంలోని కారుచోల గ్రామ వాస్తవ్యులు షేక్ అలీ అక్బర్ చిన్న కుమారుని వలీమా వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు షేక్ అబ్దుల్ సలాం - జరీనా బేగం లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారివెంట తెలుగుదేశం పార్టీ నాయకులుషేక్ గౌస్, అబ్దుల్ మునాఫ్, గొట్టం మస్తాన్ రావు, మైలవరపు వెంకట కోటయ్య, మహమ్మద్ ఖాసిం (బోడా), సద్దాం హుస్సేన్, సయ్యద్ మాబు సుభాని, షేక్ షహీన్షా, మహమ్మద్ అలీ,మిరియాలఅంకారావుతదితరులున్నారు.

## ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్




**సత్తెనపల్లి,అక్టోబర్ 7(లక్ష్యం న్యూస్):** భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని (అమానవీయ సంఘటనను) ముక్త కంఠంతో ఖండించిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలో ఉన్న నాలుగు న్యాయస్థానాల్లో విధులను బహిష్కరించి తాలుకా న్యాయస్థానం గేటు ముందు నినాదాలు చేశారు.విధులు బహిష్కరణకు ప్రధాన కారణం భారతదేశం సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై జరిగిన అమానవీయ సంఘటనను ఖండిస్తూ దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ దాడి యావత్తు న్యాయవ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్,అసోసియేషన్ బాధ్యులు చిన్నం మణి బాబు, న్యాయవాదులు రాజశేఖరుని గోపాల కృష్ణమూర్తి,సయ్యద్ అబ్దుల్ రహీమ్, దివ్వెల శ్రీనివాసరావు,కొల్లా వెంకటేశ్వరరావు,కాకర్ల నాగ వెంకట హరిబాబు,బొక్క సంగీతరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్,ఈ ఏడుకొండలు, రాజవరపు నరసింహరావు, నరిశెట్టి వేణుగోపాల్,గుర్రం పవన్, చవల బాలకోటయ్య,జూపల్లి శేషయ్య,పాటిబండ్ల రవికుమార్, ఈ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి




**అక్టోబర్ 07 (లక్ష్యం న్యూస్)**

ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని అన్ని రకాల సెలవులు ఇవ్వాలని కమ్యూనిటీ వర్కర్స్ ని ఆశ వర్కర్లుగా మార్పు చేయాలని ఫైవ్ జి మొబైల్స్ కోరుతూ మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించి డాక్టర్ నేహా కు సమస్యలపై వినతి పత్రం అందించారు. సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశా డే సందర్భంగా టీఏ డీఏలు ఇవ్వాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎం జయప్రద, ప్రసన్నకుమారి, శివలీల, తిరుపతమ్మ, లంక పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా లింగాలపాడు గోళ్ళమూడి పీ.హెచ్. సి ల వద్ద ఆశా వర్కర్ యూనియర్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు...

**ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ...**






1) ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలి. 2) అన్ని రకాల సెలవులు ఇవ్వాలి. (జాతీయ సెలవులు, పండుగ సెలవులు, వారాంతపు సెలవు, క్యాజువల్ లీవ్స్, మెడికల్ లీవ్స్)3) 52 మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలి.4) అంత్యక్రియల ఖర్చులకు రూ.20,000/-లు చెల్లించాలి. 5)యూనిఫామ్ ఇవ్వాలి.6) ప్ హెచ్ సి కి వెళ్ళిన ప్రతి సందర్భంలో టి ఏ, డి ఏలు ఇవ్వాలి.7) ఏఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి.8) కమ్యూనిటీ హెల్త్ వర్కర్ న్ను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలి.అప్పటివరకు ఆశాలతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలి.9) పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల నియామకం జరగాలి. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి.10) ఆశాలతో రికార్డ్స్ మరియు అదనపు పనులు చేయించరాదు. చేయాలని ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి. ఏసోబు, లింగాలపాడు పీహెచ్సీ ఆశ వర్కర్ యూనియన్ అధ్యక్షులు %వీ%. తిరుమలదేవి, వనజ, కవిత, గోళ్ళమూడి పీహెచ్సీ నాయకులు కె. మారత్త మ్మ,, ఆదిలక్ష్మి, సునిత, తదితరులు పాల్గొన్నారు...

## సుప్రీంకోర్టు పై దాడి అంటే..

# భారత రాజ్యాంగం పై దాడి



**న్యాయవాది: కురగంటి రాంబాబు**

నందిగామ: సిజెఐ BR గవాయ్ పై లాయర్ రాకేష్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ మరియు న్యాయవాది కురగంటి రాంబాబు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భారతదేశ ఘనమైన రాజ్యాంగంలో ప్రజలను కాపాడి రక్షించే మొదటి పౌరుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అని అలాంటి వ్యక్తి మీద దాడి జరగటం ఒక చీకటి రోజు అని భారత ప్రధాన న్యాయమూర్తి పై దాడి అత్యంత హేయమని న్యాయవ్యవస్థకి గొడ్డలి పెట్టని 140 కోట్ల మంది భారతీయుల హక్కులను పరిరక్షించి వారికి అండగా ఉండే న్యాయవ్యవస్థనే అవమానపరిచి భారత ప్రజాస్వామ్యానికి ఒక కలంకాన్ని తెచ్చిన దుర్మార్గులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా న్యాయవ్యవస్థలో న్యాయవాద వృత్తి చేపట్టకుండా నిషేధించవలెనని న్యాయవ్యవస్థలో న్యాయవాద వృత్తి పవిత్రమైనదని అటువంటి వృత్తికి కళంకం తెచ్చిన దుర్మార్గులను శిక్షించాలని భారత రాజ్యాంగం మీద దాడి అంటే ప్రజాస్వామ్యం మీద దాడి అని ఇది న్యాయవ్యవస్థకు జరిగిన అతి పెద్ద అవమానమని, న్యాయమూర్తి గౌరవం కూలిపోతే దేశ ప్రతిష్ట కూలిపోతుందని ఇలాంటి వికృత చేష్టలకు ప్రతి భారతీయుడు ఖండించాల్సిన అవసరం ఉందని లాయర్ రాకేష్ కిషోర్ ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సస్పెండ్ చేసి ప్రాక్టీస్ చేయకుండా వేటు వేయడమే కాకుండా అతనికి తగిన తీవ్రమైన శిక్ష వేయాలని భవిష్యత్తులో ఇలాంటి దౌర్జన్యాలు న్యాయస్థానాలపై జరగకుండా ఇలాంటి దుర్మార్గమైన, దుష్టత్వంతో కూడిన అటవీక చర్యలను ఉక్కు పాదంతో అణచివేయాలని ఈ సందర్భంగా రాంబాబు తెలియజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**యడ్లపాడు అక్టోబర్ 7 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని బోయపాలెం నుండి ఫిరంగిపురం వెళ్ళే మార్గంలో సంఘం గోపాలపురం వద్దగుర్తు తెలియని వాహనం సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని పురుషుడు ని ఢీకొట్టడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రస్తుతం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు. మృతుని వివరాలను తెలిసిన వారు లేదా ఆయన కుటుంబ సభ్యులు/స్నేహితులు ఉంటే, యడ్లపాడు పోలీస్ స్టేషన్లో సంప్రదించలని ఎస్ ఐ టి.శివరామకృష్ణ తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:SI యడ్లపాడు: 9440796256,CI చిలకలూరిపేట రూరల్:9440796268

# జీవాల సంత ప్రారంభం



సంత జరుగు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**లక్ష్యం బ్యూరో అన్నమయ్య జిల్లా**

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యాడ్ ఆవరణంలో మంగళవారం ఉదయం జీవాల సంతను లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎంటి షఫీ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం చుట్టుపక్కల ప్రాంతాలు మరియు చుట్టుపక్కల మండలాల రైతులకు గొర్రెలు మేకలు పెంపకం దారులకు వ్యాపారులకు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఆవరణంలో సంత అనువుగా ఉంటుందని స్థానిక రైతులు వ్యాపారులు పెంపకం దారులకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సంత ఏర్పాటుకు సహకరించాలని మంత్రి సహకారంతో సంతలో వసతులన్నీ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం తెదేపా నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మార్కెట్ కమిటీ సంత ప్రాంతాన్ని సందర్శించారు మార్కెట్ కమిటీనీ వ్యాపారులు రైతులు గొర్రెలు మేకలు పెంపకం దారులకు ఉపయోగపడే విధంగా సంత ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మదన్మోహన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున శివారెడ్డి మల్లీనాయుడు ఖాదర్బాషా మస్తాన్ బిజెపి కృష్ణ సంజీవరాజు దర్బార్ తదితరులు పాల్గొన్నారు

# కోనసీమలో కొబ్బరి చెట్లు ఏమౌతున్నాయి...

**కాకినాడ, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

కోనసీమ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది పచ్చని కొబ్బరి చెట్లు. రోడ్డు.. ఆ రోడ్డుకు ఇరువైపులా ఉండే కొబ్బరి చెట్లు.. వాటి మధ్యన ప్రయాణం.. మనసుకు ఓ ప్రశాంతత. కానీ కోనసీమలో ఇప్పుడు ఆ కొబ్బరి చెట్లు కనుమరుగువతున్నాయి. కన్నకొడుకులా పెంచుకున్న ఆ కొబ్బరి చెట్లు వాడిపోతున్నాయి.. ఆ తర్వాత కూలిపోతున్నాయి. దీంతో ఆ రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. అసలింతకీ.. కొబ్బరి చెట్లు ఎందుకు కూలుతున్నాయి? దానికి కారణం ఏంటి? అసలేం జరుగుతోంది? సముద్రపు నీరు చేరడంతో కుళ్లిపోతున్న కొబ్బరి చెట్లు.. కోనసీమలోని కొబ్బరి చెట్లు చనిపోతుండటంతో ఇప్పుడు ప్రత్యక్షంగా 10 గ్రామాలు.. పరోక్షంగా 20 గ్రాముల రైతులు నష్టపోతున్నారు. దీనికి కారణం శంకర గుప్తం డ్రైనేజీ. వైనతేయ నదీ పాయలో సముద్రం పోటు సమయంలో వచ్చిన నీరు శంకర గుప్తం డ్రైనేజీ ద్వారా చింతలపూడి గ్రామం వరకు వెనక్కి రావడంతో కొబ్బరి తోటలలో ఆ సముద్రపు నీరు నిలిచిపోతుంది. శంకరగుప్తం మేజర్ డ్రైనేజీ వైనతేయ నది లింక్ ఉంది. శంకరగుప్తం డ్రైయిన్‌కి ప్రధానంగా నాలుగు లింక్ డ్రైనేజీలు ఉన్నాయి. ఒకటి అంతర్వేది, రెండు వేప చెట్టు డ్రెయిన్, పోలవరం డ్రెయిన్, నాలుగు ముత్యాల పేట డ్రెయిన్. ఈ నాలుగు డ్రెయిన్‌ల నుంచి వచ్చే నీరు వల్ల గ్రామాలు దెబ్బతింటున్నాయి. దీనికి అధ్యయనం చేయడానికి హార్టికల్చర్, అగ్రికల్చర్, బి డబ్ల్యూ టి, స్కాలర్స్, ఫిలాసఫర్స్, సైంటిస్టులు వచ్చారు.. వచ్చారు చూసారు వెళ్లారు గాని ఎవ్వరు నివేదికలు ఇవ్వలేదంటున్నారు గ్రామస్తులు. ాఔఉఅ రిగ్గుల వేస్ట్ ఆయిల్ సముద్రంలో కలుస్తోందని ఆరోపణలు.. ాఔఉఅ రిగ్గులు గ్రామాల చుట్టుపక్కల ఎక్కువగా ఉండటంతో వాటి నుండి వచ్చే వేస్ట్ ఆయిల్ అంత సముద్రంలోకి విడిచి పెడుతున్నారని చెబుతున్నారు. సముద్రపు నీరు పూర్తిగా కలుషితమవుతుందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇకపై తాము ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెబుతున్నారు. కోనసీమ నుంచి ఆర్మీలో పని చేస్తూ దేశానికి సేవలందిస్తున్నారు రాజేష్. మరో ఏడాదిలో రిటైర్‌మెంట్ తీసుకుని స్వస్థలానికి వచ్చి తన కొబ్బరి తోట చూసుకుందామనుకునేది ఆయన ఆలోచన. కానీ ఇప్పుడు తన తోటకు వస్తే దుఃఖం వస్తుందంటున్నారు. నేల కూలిన కొబ్బరి చెట్లను చూసి గుండె బరువెక్కుతుందని ఆవేదన చెందుతున్నారు. కొబ్బరిపై ఆధారపడ్డ పరిశ్రమలు మూతపడ్డాయన్న రైతులు.. కోనసీమ కొబ్బరి రైతులు ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని 2014 ఇప్పటివరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన దొరబాబు అనే వ్యక్తి. కొబ్బరికాయలు ఎక్స్‌పోర్ట్ చేయడం.. కొబ్బరి తాడును తయారు చేయడం.. ఇలా అనేక పరిశ్రమలు ఇప్పుడు ఈ ప్రాంతంలో మూతపడ్డాయంటున్నారు. ఆదాయం లేక చాలా మంది పూర్తిగా గ్రామాన్ని వదిలి వలస వెళ్లే పరిస్తితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయన. రాజోలు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ాఔఉఅ రిగ్గులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చిన వ్యర్థ ఆయిల్‌ని సముద్రంలోకి వదులుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సముద్ర నీరు కూడా పూర్తిస్థాయిలో రంగు మారిపోయిందని.. విషపూరితంగా మారిపోయిందంటున్నారు. ఆ నీరే కొబ్బరి చెట్ల మధ్యలోకి రావడం వల్లే పూర్తిస్థాయిలో కుళ్ళిపోతున్నాయని చెబుతున్నారు. న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్న రైతులు కోనసీమ కొబ్బరి చెట్ల వినాశనానికి కారణమవుతున్న శంకరగుప్తం డ్రైయిన్‌కి సంబంధించి పూర్తిగా విశ్లేషణ చేపడితే.. ఇది మొత్తం 22 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 1990లలోనే ఈ కాలువ నిర్మాణానికి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే 2014లో చేపట్టిన డ్రెడ్జింగ్ పనులు ఇప్పుడు తమకు శాపాలుగా మారాయి అంటున్నారు ఈ ప్రాంతవాసులు. 16 కిలోమీటర్లు డ్రెడ్జింగ్ చేయాల్సింది.. 8 కిలోమీటర్లు చేసి వదిలేశారని చెబుతున్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో చర్యలు చేపడితే సమస్య పరిష్కారమవుతుందని.. లేదంటే తాము ఇక పోరు బాట పడతామని చెబుతున్నారు.

# కుక్కునూరు లో అర్ధరాత్రి వేళ

## అధికారుల రాకతో పరారైన ఇసుక అక్రమార్కులు

**ఏలూరు ( లక్ష్యం న్యూస్ )**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాకు ఇసుక మాఫియా ప్రయత్నం చేసింది. పాములేరు నదీ పరీవాహం నుంచి ఇసుక అక్రమంగా సేకరించి అంతరాష్ట్ర సరిహద్దులు దాటించేందుకు సిద్ధపడ్డారు. కుక్కునూరు మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు సమాచారం అందుకుని రంగంలోకి దిగారు. వాచర్స్ సహకారంతో పోలీస్ వస్తున్నారన్న సమాచారంతో అప్రమత్తం అయి అక్రమార్కులు తప్పించుకున్నారు.

# 13 నుంచి కాలేజీల బంద్...

**హైదరాబాద్, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు మరోమారు మూతపడనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల నిర్వహణ సంఘం ప్రకటన వెలువరించింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేకుంటే అక్టోబర్ 13 నుంచి ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేయనున్నట్లు పేర్కొంది. గత నెలలో రూ.900 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అక్టోబర్ 1 వరకు కేవలం రూ.300 కోట్లు మాత్రమే చెల్లించిందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. దసరాకు ముందు మరో రూ.600 కోట్లు, దీపావళికి ముందు అదనంగా రూ.600 కోట్లు విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు పెండింగ్ బకాయిలు చెల్లించలేదని ఆయన అన్నారు.మిగిలిన బకాయిలను అక్టోబర్ 12 నాటికి విడుదల చేయాలని, లేదంటే అక్టోబర్ 13 నుంచి అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సంఘానికి మద్దతు తెలుపుతూ దసరాకు ముందు రూ.1,200 కోట్లు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ దాదాపు రూ.10 వేల కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించడంలో విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.కాగా ప్రైవేట్ కాలేజీలు ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంపై సమ్మె చేస్తామని బెదిరించడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను అసోసియేషన్‌తో చర్చలు జరిపేందుకు సీఎం రేవంత్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఈ వారం కళాశాల యాజమాన్యాలతో సమావేశమయ్యే అవకాశం ఉంది.ద

# శబరిమలలో గోల్డ్ స్కామ్

**తిరువనంతపురం, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

శబరిమల ఆలయ ద్వారపాలకుల విగ్రహాలకు అమర్చిన బంగారు పూత తాపడాల బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వోం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ కేసు, శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. ఈ కుంభకోణంపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది.స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను చట్టం ముందు నిలబెట్టాలని హైకోర్టు ఆదేశించింది. ఈ స్కామ్‌కు బలం చేకూర్చే కీలక అంశాన్ని విచారణ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు అధ్యక్షుడికి పంపిన ఒక ఈ-మెయిల్‌ను కోర్టు పరిశీలించింది.శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల తాపడాలకు బంగారపు పూత పనులు పూర్తయిన తర్వాత తన దగ్గర అదనంగా పసిడి పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. దీన్ని చూస్తుంటే పొట్టి దగ్గర మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు, దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.అసెంబ్లీలో ఈ సంఘటనపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. ప్రతిపక్ష నాయకుడు ఎ ఆ సతీశన్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు రెండూ దొంగతనం గురించి తెలిసినప్పటికీ దానిని అణచివేయాలని కుట్రలు చేశాయని ఆయన ఆరోపించారు.

# సింగూరు ప్రాజెక్టుకి కొనసాగుతున్న వరద

**సంగారెడ్డి ( లక్ష్యం న్యూస్ )**

జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. దాంతో మూడు స్పిల్ వే గేటు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. ఇన్ ఫ్లో- 20858, ఔట్ ఫ్లో- 21240 క్యూసెక్కులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం- 29.917 టీఎంసీలు. ప్రాజెక్టు ప్రస్తుత నీటి సామర్థ్యం- 18.169 టీఎంసీలు.

# తెలంగాణలో టీడీపీ... భారీ స్కెచ్

**హైదరాబాద్, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

తెలంగాణలోపార్టీ బలోపేతం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారా? మెల్లగా పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారా? గ్రేటర్ విశాఖలో సత్తా చాటాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఇలానే ఉన్నాయి. కొద్ది రోజుల కిందట తెలంగాణ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకుండా.. క్రమేపి పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వివిధ కారణాలతో పార్టీని వీడిన వారిని రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా బిఆర్ఎస్ లో ఉన్న పూర్వ టిడిపి నేతలతో మంతనాలు చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే తెలుగుదేశం పార్టీ తెలంగాణలో యాక్టివ్ కావడం ఖాయం. అయితే మొన్నటి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ ఉద్దేశం కూడా అదేనని తెలుస్తోంది.అయితే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేస్తారని తెలుస్తోంది. 2023 తెలంగాణ ఎన్నికలకు ముందు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తెలంగాణలో ఎన్నికలు జరిగిన సమయానికి ఏపీలో చంద్రబాబు అరెస్టయ్యారు. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో వ్యూహాత్మకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంది తెలుగుదేశం పార్టీ. అయితే చంద్రబాబు నిర్ణయాన్ని విభేదించారు కాసాని జ్ఞానేశ్వర్. అప్పటికే తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేయగలిగారు జ్ఞానేశ్వర్. పోటీ నుంచి తప్పుకోవడంతో జ్ఞానేశ్వర్ పునరాలోచనలో పడ్డారు. కెసిఆర్ పిలుపుతో బి ఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కానీ అప్పటి నుంచి టీటీడీపీ అధ్యక్ష పదవిని భర్తీ చేయలేదు చంద్రబాబు.అయితే ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ముగ్గురు నేతల మధ్య పోటీ జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు కృష్ణారెడ్డి. తరువాత టిడిపిని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు. కానీ ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తీగల కృష్ణారెడ్డి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏకంగా సైకిల్ ఎక్కేశారు. మరోవైపు మాజీ మంత్రి బాబు మోహన్ సైతం ముందుగా గులాబీ పార్టీలోకి వెళ్లారు. తరువాత బిజెపిలో చేరారు. చివరకు పాత పార్టీ సైకిల్ ఎక్కేశారు. అయితే ఈయన సైతం అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అరవింద్ కుమార్ గౌడ్ ఆ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఈయన సీనియర్ నేత దేవేందర్ గౌడ్ మేనల్లుడు. పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఈ ముగ్గురు నేతల్లో ఎవరికో ఒకరికి పదవి ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.మరోవైపు గులాబీ పార్టీ నుంచి చాలామంది నేతలు టిడిపి వైపు వస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. మొన్న ఆ మధ్యన పార్టీ హైకమాండ్తో విభేదించిన కేసీఆర్ కుమార్తె కవిత టిడిపిలో చేరుతారని తెగ ప్రచారం నడిచింది. మరోవైపు మాజీ మంత్రి మల్లారెడ్డి, నామా నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన కమ్మ సామాజిక వర్గం నేతలు ఎక్కువగా టిడిపి వైపు టర్న్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే చంద్రబాబు సైతం స్థానిక రాజకీయాలను అనుసరించి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థలతోపాటు జీవీఎంసీ ఎన్నికల్లో ఉనికి చాటుకొని.. క్రమేపి పార్టీని అభివృద్ధి చేసి పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# ఎకరం రూ.177 కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ.177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ సంస్థ మొత్తం రూ.1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసుకుంది. టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ.1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ.100-120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ.177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ.1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో కూడా రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలిస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ.177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి. సోమవారం జరిగిన బహిరంగ వేలంలో 513 చదరపు గజాల విస్తీర్ణంలోని ఒక ప్లాట్‌కు చదరపు గజం (చ.గ.) ధర రూ.1.14 లక్షలు పలికింది. హెచ్ఐజీ కేటగిరీకి చెందిన మరో ప్లాట్ చ.గ. రూ.లక్షకు అమ్ముడైంది. ఈ వేలంలో మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్లకు గాను హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల ఆదాయం లభించింది. వేలంలో పాల్గొన్న 27 మంది బిడ్డర్ల కారణంగా చ.గ. సగటు ధర రూ.91,947గా నమోదైంది. ఈ డబుల్ రికార్డులతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత జోరును సంతరించుకుంది.

# నవీన్ యాదవ్ పేరుకే ప్రాధాన్యం

**హైదరాబాద్, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎంపిక ఆలస్యమవుతోంది. ఉపఎన్నికపై చర్చించేందుకు, అభ్యర్థిని ఖరారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి .. పార్టీ అధ్యక్షుడు ఖర్గేతో సమావేశం అయ్యేందుకు బెంగళూరు వెళ్లారు. యాదవ్ సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించుకున్నారు. గతంలో మజ్లిస్ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నారు. ఆయన వైపు రేవంత్ మొగ్గు చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు మూడు రోజులు స్థానిక నేతలు, కార్యకర్తలతో చర్చలు జరిపి నాలుగు పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో ప్రధానంగా బొంతు రామ్మోహన్, నవీన్ యాదవ్ పేర్లు ఎక్కువగా ప్రచారంలోకి వస్తున్నాయి. నవీన్ యాదవ్ కుటుంబానికి స్థానికంగా పట్టు ఉంది. చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడిగా ఆయన నియోజకవర్గంలో కీలకంగా ఉంటారు. మజ్లిస్ తరపున నవీన్ యాదవ్ ఓ సారి పోటీ చేశారు. 2014లో మజ్లిస్ తరపున పోటీ చేసి .. 9వేల ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లో బీఆర్ఎస్ తో అవగాహన కారణంగా మజ్లిస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. సొంత బలంతోనే మూడో స్థానంలో నిలిచారు. 2023లోనూ అదే అవగాహన కొనసాగడంతో మజ్లిస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పుడు రేవంత్ ఆయన కుటుంబం మాస్ పవర్ పై నమ్మకంతో వారికే టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థిత్వం కోసం మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. యాదవ సామాజికవర్గానికి ఇవ్వాలంటే తనకే ఇవ్వాలంటున్నారు. అయితే ఆయన స్థానికుడు కాదు. పాతబస్తీకి చెందిన నేత కావడంతో జూబ్లిహిల్స్ లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చని చెబుతున్నారు. మరికొంత మంది టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నా.. స్థానకి బలం.. వ్యక్తిగత బలం అన్నీ కలసి వచ్చి నవీన్ యాదవే అందరికీ కనిపిస్తున్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నిక.. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు చాలా ముఖ్యం.

# ఆటోవాలా.. రోజు గడిచేది ఎలా..

**హైదరాబాద్, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. అయితే మహిళలకు లబ్ధి చేకూర్చే ఉచిత బస్సు పథకం.. పరోక్షంగా ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసింది. ప్రయాణానికి ఆటోలను వినియోగించే మహిళలు.. ఉచి తం కావడంతో బస్సు ప్రయాణానికే మొగ్గ చూపుతు న్నారు. రోజంతా కష్టపడినా పూట గడవని దయ నీయ స్థితిలో ఆటో డ్రైవర్లు బతుకులు వెళ్లదీస్తున్నారు. వాస్తవానికి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవ ర్లకు నష్టం కలుగుతుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏడాదికి రూ. 12,000 అందిస్తామని హామీ కూడా ఇచ్చింది. కానీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఉచిత బస్సు ప్రయాణ విధానంతో దెబ్బ తిన్న ఆటో డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సంవత్స రానికి రూ.15,000 అందిస్తున్నది.దీంతో ఆటో డ్రైవర్లకు అండగా నిలవడంలో ఏపీని ఆదర్శంగా తీసుకుని తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి వార్షిక ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుం బాలు మనుగడ కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వ హామీ మాత్రం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 వార్షిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణలోని యూనియన్లు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. 'తెలంగాణ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.- ఆర్థిక సహాయం లేకుండా వేలాది మంది డ్రైవర్లకు మనుగడ అసాధ్యంగా మారింది' అని తెలంగాణ ఆటో డ్రైవర్, కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ కన్వీనర్ బండారపు వెంకటేశం వాపోతున్నారు. 'మా ఆదాయాలు పడిపోయాయి, అప్పులు పెరుగుతున్నాయి, పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ అంతటా ఆటో డ్రైవర్లు జీవనోపాధికి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి తీసుకురావడంతో పాటు.., ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఆధిపత్యం వల్ల ఆటోవాలాల రోజువారీ ఆదాయం తగ్గింది. చాలా మందిని పేదరికంలోకి నెట్టింది. ఈ నష్టాలను పూడ్చడానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ఉపశమనం ప్రవేశపెట్టినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మాత్రం ఇంకా నెరవేరలేదు.హైదరాబాద్‌లో 3 లక్షలకు పైగా ఆటో డ్రైవర్లు, తెలంగాణ అంతటా 10 లక్షలకు పైగా- అంటే దాదాపు 25 లక్షల మంది ఈ వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో వారిది కీలక పాత్ర అయినప్పటికీ, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ పథకాలేవి అందుబాటులో లేవు. పరిస్థితిని మరింత దిగజార్చే విధంగా ఇంధన ధరలు, జీవన వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ, ఛార్జీలు మాత్రం ఇప్పటికీ కనీసం రూ. 20, కిలోమీటరుకు రూ. 12 గానీ ఉంది. చాలా మంది డ్రైవర్లు ఇప్పుడు నెలకు రూ. 15,000 నుంచి రూ. 20,000 మాత్రమే సంపాదిస్తున్నారు.ఇంటి కిరాయి, కిరాణా సామాగ్రి, పిల్లల పాఠశాల ఫీజులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి కూడా వారి ఆదాయం సరిపోవడం లేదు. వాహనాలను అద్దెకు తీసుకునే వారు మరింత దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు ఆటోకు కిరాయి చెల్లిస్తున్నారు. ఈ గణాంకాలన్నీ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సంక్షోభం స్థాయిని వెల్లడిస్తున్నాయి. మేము రోజుకు 10 నుండి 12 గంటలు పని చేస్తాం, కానీ ఇప్పటికీ మా జీవితాలు మారాలేదు' అని ఆటో డ్రైవర్ వెంకటేశం చెబుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే రైడ్-బుకింగ్ అప్లికేషన్ వారి భారాన్ని గణనీయంగా తగ్గించగలదని కూడా ఆయన అభిప్రాయపడుతున్నారు. ప్రతి రైడ్‌లో 40 శాతం వరకు కమిషన్ వసూలు చేసే ప్రైవేట్ యాప్‌ల మాదిరిగా కాకుండా, రాష్ట్ర నిర్వహణ ప్లాట్‌ఫామ్ డ్రైవర్లు తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని మిగుల్చుకోవడానికి, ప్రభుత్వం ఈ రంగాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడటానికి ఉపయోగపడుతుంది.మాజీ మంత్రి కేటీఆర్ ఇలాంటి ప్రణాళికను ప్రతిపాదించగా, రాష్ట్ర ప్రభుత్వం దానిని పునరుద్ధరించేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో ఆవేదన చెందుతున్న ఆటో డ్రైవర్లలో ఆగ్రహం పెరిగిపోతున్నది. అయితే ఆటో డ్రైవర్ల దుస్థితిపై సికింద్రాబాద్‌లోని భారతీయ మజ్దూర్ సంఘ్? (బీఎంఎస్) ఇన్‌ఛార్జ్ శ్రీధర్ స్పందిస్తూ... ఉచిత బస్సు పథకం, యాప్ ఆధారిత సేవలకు ముందు, డ్రైవర్లు రోజుకు రూ.2,500 నుంచి రూ.3,000 సంపాదించారని గుర్తు చేశారు. ఇప్పుడు, రూ.1,000 సంపాదన కూడా చాలా కష్టతరంగా మారిందని, రూ.12,000 సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, రైడ్-హెయిలింగ్ కంపెనీలు వసూలు చేసే కమిషన్లను పరిమితం చేయాలని రవాణా మంత్రి పొన్నంకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'ఆరేళ్లుగా ఈ వృత్తిలోనే కష్టపడుతున్నా ప్రస్తుతం రోజుకు కనీసం రూ. 1000 సంపాదించడం కూడా కష్టమైపోయింది. ఈ సంపాదన- నా కుటుంబాన్ని పోషించడానికి సరిపోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు అక్కడి ప్రభుత్వం ముందడుగు వేసింది. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ఆటోడ్రైవర్లను విస్మరించిందని' లోతుకుంటకు చెందిన ఆటో డ్రైవర్ జేమ్స్ తన ఆవేదనను పంచుకున్నారు.ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి విషాదకరంగా, ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నది. 198 మంది ఆటో డ్రైవర్లు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని, మరికొందరు ఈ వృత్తిని విడిచిపెట్టారని యూనియన్ నాయకులు చెబుతున్నారు. అయినా ఇప్పటికీ ఆటో నడుపుతున్న వారు భారీ అప్పుల్లో కురుకుపోతున్నారు. వాహన రుణాలపై వడ్డీగా ప్రతి నెలా రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ చెల్లిస్తున్నారు.ప్రభుత్వం తమ దుస్థితిని నిర్లక్ష్యం చేస్తోందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పండుగల సమయంలో ఆర్థిక సహాయం పంపిణీ చేస్తుండగా, కానీ తెలంగాణలో మాత్రం ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానం చేసిన సహాయంలో రూ. 1,000 కోట్లకు పైగా బాకీ ఉందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఛార్జీల సవరణలు, సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల నియంత్రణతో సహా తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని ఆటోడ్రైవర్లు హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు ఎంతో మంది జీవనోపాధి వనరుగా ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు మనుగడ కోసం రోజువారీ పోరాటం చేయాల్సివస్తున్నది. ఆదాయాలు కుప్పకూలిపోవడం, అప్పులు పెరగడం, ఆత్మహత్యలు పెరగడంతో, తెలంగాణ ఆటో- డ్రైవర్లుగా తమ బతుకులు కునారిల్లాయని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చేస్తున్నట్టుగా ప్రభుత్వం ఇప్పుడు చర్య తీసుకోవాలని వారు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# విశాఖపట్నంలో ఓజీ కారవాన్ బస్సు

## స్టార్ హోటల్ రేంజ్‌లో సౌకర్యాలు

**విశాఖపట్టణం, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి విలాసవంతమైన కారవాన్ బస్సులను త్వరలో ప్రవేశపెడుతున్నాయి. విశాఖపట్నం నుండి అరకు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు ఇవి అద్భుతమైన అనుభూతిని ఇస్తాయి. ఏసీ పడక గదులు, వంటగది, టీవీ, వైఫై వంటి సౌకర్యాలతో రెండు కుటుంబాలు సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. ఒక్కో వ్యక్తికి రూ.2,500తో రాత్రి బసతో కూడిన ప్యాకేజీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి కారవాన్ బస్సులను త్వరలో అందుబాటులోకి తెస్తున్నాయి. ఈ బస్సులు నగర ప్రజలకు అద్భుతమైన పర్యాటక అనుభూతిని ఇస్తాయి. వీటిలో విలాసవంతమైన సౌకర్యాలు ఉంటాయి. పర్యాటక శాఖతో ఒప్పందం తర్వాత నిర్వాహకులు ప్యాకేజీలు ప్రకటిస్తారు. ఈ ఓజీ కారవాన్ బస్సులు స్టార్ హోటళ్లలా ఉంటాయి.. వీటిలో ఏసీ పడక గదులు, విశాలమైన హాళ్లు, వంటగది, మరుగుదొడ్డి వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఎంతో సౌకర్యంగా ప్రయాణించవచ్చు. విశాఖపట్నం నుంచి అరకు, పాడేరు, వంజంగి, లంబసింగి, అరసవల్లి, శ్రీకాకుళం, సీతంపేట, అన్నవరం, రాజమహేంద్రవరం, కాకినాడ వంటి అనేక పర్యాటక ప్రాంతాలను ఈ కారవాన్ బస్సులలో సందర్శించవచ్చుఈ ఓజీ కారవాన్‌లను విశాఖలో పర్యాటకులను ఆకర్షించడానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఓజీ కారవాన్‌లో రెండు కుటుంబాలు ప్రయాణించొచ్చు. అందుకు అవసరమైన వసతులు ఈ కారవాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ ఓజీ బస్సులో కూర్చోవడానికి సోఫాలు, పడకలు, మ్యూజిక్ సిస్టం, వినోదం కోసం రెండు టీవీలు, వైఫై, నచ్చిన ఆహారం వండుకోవడానికి వంటగది కూడా ఉంటుంది. ఒక్కో వ్యక్తి రూ.2,500 చెల్లిస్తే ఈ ఓజీ బస్సులో.. రాత్రి బసతో పాటు రోజంతా ప్రయాణించొచ్చు. పర్యాటకశాఖతో జరిగే ఒప్పందం మేరకు ఈ ధర ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.ఎవరైనా పర్యాటక ప్రదేశాల సందర్శించాల నుకుంటే ఈ కారవాన్ బస్సులు చాలా సౌకర్యంగా ఉంటాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి జాలీ ట్రిప్ వేయొచ్చు. ఈ ఓజీ బస్సులో ఒకేసారి 10 నుంచి 15 మంది వెళ్లిరావొచ్చని చెబుతున్నారు. ఈ ప్యాకేజీలో ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు సమకూరుస్తారు. అంతేకాదు ఒకవేళ ఎవరికైనా ప్రత్యేకంగా వంటకాలు కావాలంటే ముందుగా చెబితే చేయిస్తాము అంటున్నారు. ఈ ఓజీ కారవాన్‌లో పైలట్‌తో పాటుగా వచ్చిన వారికి పర్యాటక ప్రాంతాల గురించి వివరించేందుకు గైడ్ కూడా అందుబాటులో ఉంటారు.త్వరలోనే ఈ ఓజీ కారవాన్ ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారు నిర్వాహకులు. ఒకవేళ ఎవరికైనా ఆసక్తి ఉంటే.. లిలిలి.నీతీతిఇ-జీతీజీలజీనిబ.ఇనీఎ, 94400 30707 నంబరులో సంప్రదించాలని సూచిస్తున్నారు. విశాఖపట్నం నుంచి కారవాన్ టూరిజానికి నిబంధనలు రూపొందిస్తు న్నామని చెబుతున్నారు. ఈ కారవాన్ టూరిజం ప్యాకేజీ ధరలపై త్వరలో క్లారిటీ వస్తుందని.. ఏ ప్రాంతానికి వెళితే, ఎంత ధర చెల్లించాలో నిర్ణయించాలనేది చర్చిస్తున్నామ ంటున్నారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని చెబుతున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు మరికొన్ని పర్యాటక ప్రాంతాల్లో కూడా ఈ కారవాన్ టూరిజం అందుబాటులోకి రానుంది. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

# మూడు పార్టీలనూ “లోకల్” ముంచేస్తుందా?

**విజయవాడ, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది. 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అడ్వాంటేజీ ఉంటుంది. అంగబలం, అర్థబలం సమృద్ధిగా ఉండటంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ ప్రాంతంలో కూడా గెలిస్తే మేలు జరుగుతుందని ప్రజలు సహజంగా భావిస్తారు. అందుకే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎక్కువగా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తూ ఉంటాయి.. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అగ్రనేతలు మాత్రం కలసికట్టుగానే ఉన్నారు. కానీ నేతల మధ్యనే సఖ్యత లేదు. అది వాస్తవం. ఏ పార్టీ నియోజకవర్గంలో అధికారంలో ఉంటే మిగిలిన కూటమి పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నేతలు వ్యతిరేకిస్తున్నారు. నామినేటెడ్ పదవులు తమకు దక్కకపోవడంతో పాటు పనుల కేటాయింపులో కూడా తమకు ప్రాధాన్యత దక్కడం లేదన్న అసహనం, అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తుంది. మద్యం షాపులు, ఇసుక, కాంట్రాక్టు పనులు వంటి విషయాల్లో తమకు అన్యాయం జరుగుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు.? అసంతృప్తి.. అసహనం... కూటమి ప్రభుత్వం ఇటు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మరొకవైపు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. కానీ నేతల మధ్య సమన్వయం లేమి కూటమి కొంపముంచుతుందేమోనన్న ఆందోళన ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు పిఠాపురం నియోజకవర్గమే తీసుకుంటే అక్కడ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే అక్కడ జనసేనలోనే రెండు నుంచి మూడు గ్రూపులున్నాయి. ఇక టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య పొసగడం లేదు. ఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. లోకల్ ఎన్నికల్లో దెబ్బతీసి ఎమ్మెల్యేను అధినాయకత్వం ముందు దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తుందంటున్నారు. అదే జరిగితే కూటమిలోని మూడు పార్టీలకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్నుపోట్లు తప్పవని కూటమి పార్టీ నేతలే అంటుండటం విశేషం. అయితే మరో మూడు నాలుగు నెలల సమయం ఉండటంతో అప్పటికి పరిస్థితి చక్కబడే అవకాశాలున్నాయన్న ఆశలు మాత్రం నేతల్లో కనిపిస్తుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సంక్షేమ పథకాలు కలిసొస్తాయా

**విజయవాడ అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగినా గట్టెక్కిస్తాయని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పదే పదే సంక్షేమం పదాన్ని వల్లె వేస్తున్నారు. అభివృద్ధి అన్న మాట కంటే ఎక్కువగా సంక్షేమం అనే పదమే ఎక్కువ సార్లు ఆయన నోట వినిపిస్తుంది. గత పదిహేను నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు పదిహేను వేల రూపాయలు వంటి పథకాలను అమలు చేశారు. వీటితో పాటు తల్లికి వందనంతో పాటు అన్నదాతకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశారు. సంక్షేమం విషయంలో చంద్రబాబు ను ఎవరూ తప్పుపట్టలేరు. గత మూడు దఫాలుగా... నిజానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు సంక్షేమం అమలు చేసిన దానికంటే ఎక్కువగా ఈ టర్మ్ లో అమలు చేసి చూపుతున్నారు. గతంలో మూడు దఫాలు ఆయన విజన్ తో పనిచేసేవారు. సంక్షేమం అనేది ఆయనకు లీస్ట్ ప్రయారిటీగా ఉండేది. రాష్ట్ర భవిష్యత్ అంటూ సుదూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారు. కానీ ఈసారి మాత్రం చంద్రబాబు నాయుడు అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడంతా సంక్షేమ మంత్రమే ఆయన నోటి నుంచి వినిపిస్తుండటం ఒకింత పార్టీ నేతలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చంద్రబాబు నాయుడు తన పై ఉన్న అపవాదును చెరిపేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయరు అన్న వారి నోళ్లను మూయించడానికే సంక్షేమాన్ని భారమైనా భుజానకెత్తుకున్నారంటున్నారు.అయితే సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రెండోసారి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ అనేక సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడిగా అమలు చేసిన కేసీఆర్ ను కూడా ప్రజలు ఓడించారు. ఇక గత ప్రభుత్వ హయాంలో దాదాపు 2.75 లక్షల కోట్ల రూపాయలను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశానని జబ్బలు చరుచుకున్న జగన్ ను కూడా పక్కన పెట్టేశారు. అంటే సంక్షేమం ఎప్పటికప్పుడు టర్న్ అవుతుందా? అన్నది మాత్రం ఇక్కడ అర్థం కావడం లేదు. ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే ఒకింత ఎక్కువే ఇవ్వాల్సి ఉంటుంది. కోతలు పెట్టడానికి వీలుండదని భావించి ప్రజలు మార్పును కోరుకుంటే సంక్షేమ మంత్ర పనిచేయదని చెప్పాలి. అందుకే చంద్రబాబు పదే పదే సంక్షేమం నినాదాన్ని అందుకున్నప్పటికీ ఫలితాలు మాత్రం చివర వరకూ చెప్పలేమన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రానురాను రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దిగజారిపోవడమే తప్పించి పెరగడం జరగదని తెలిసినా పాలకులు మాత్రం సంక్షేమం వైపునకు పరుగులు తీయడం కొన్నివర్గాల నుంచి పెదవి విరుపులు వినిపిస్తున్నాయి.

# ఏపీలో ‘స్క్రబ్‌టైఫస్’ కే కలకలం

**నెల్లూరు, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్‌లో ‘స్క్రబ్ టైఫస్’ కేసులు కలకలం రేపుతున్నాయి. నల్లిని పోలిన చిన్న కీటకం కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం అధికం. జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి. చికిత్స ఆలస్యమైతే మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీసి ప్రాణాంతకం కావచ్చు. నెల్లూరు జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయి. పరిసరాల శుభ్రత, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. లక్షణాలు కనిపిస్తే రక్త పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఏపీలో ‘స్క్రబ్ టైఫస్’ కేసులు నమోదయ్యాయి.. నల్లిని పోలిన ఒక చిన్న కీటకం కుడితే ఈ స్క్రబ్‌టైఫస్ బారినపడతారు. ఇది ఇళ్లలో పెద్దవాళ్లు, పిల్లలను కుడుతుంది.. కాకపోతే ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు స్క్రబ్ టైఫస్ టెన్షన్ మొదలైంది. కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ కీటకాలు ఇప్పుడు అన్ని చోట్లకూ వ్యాపించాయంటున్నారుఒక కీటకం కుడితే నల్ల మచ్చ వస్తుంది. ఏడు రోజుల పాటు జ్వరం ఉంటుంది. డెంగీ లాగే కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌కు దారి తీసి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. లక్షణాలను బట్టి యాంటీ బయోటిక్స్‌తో నయం చేయవచ్చు. కొన్నిసార్లు ఐసీయూ చికిత్స కూడా అవసరం అవుతుందని చెబుతున్నారు వైద్యులు.తాజాగా నెల్లూరు జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయి. కావలి, వెంకటేశ్వరపురం, మనుబోలు, ఎన్టీఆర్‌నగర్‌లో ఈ ఏడాది 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా స్క్రబ్ టైఫస్ బాధిత కుటుంబ సభ్యులతో పాటుగా ఆ చుట్టుపక్కల వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? అని టెస్ట్‌లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరికైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి జీజీహెచ్‌కు పంపుతున్నారు. ఈ టైఫస్ జ్వరం నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేయాలని సూచిస్తున్నారు డాక్టర్లు.ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ ఇంట్లో పాత దిండ్లు, పరుపులు, మంచాలు, పరుపులు వంటివి తీసివేయడం మంచిదంటున్నారు. ఈ కీటకాలు రాత్రి వేళల్లో ఎక్కువగా దాడి చేసే అవకాశం ఉందంటున్నారు. అందుకే పిల్లల కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలని సూచిస్తున్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల, వ్యవసాయ భూముల పక్కన నివసించే వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ పురుగులు ఎక్కువగా పొట్ట, బుగ్గలు, ఛాతి, పాదాలప కుడుతాయి అంటున్నారు.స్క్రబ్ టైఫస్ విషయంలో భయం అవసరం లేదని.. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామంటున్నారు డాక్టర్లు. ఒకవేళ ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకపోతే డెంగీ, టైఫాయిడ్, మలేరియాగా భావించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నారు డాక్టర్లు. ఒకవేళ మచ్చలు కనిపిస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ నిర్ధారించేందుకు రక్త పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ ప్రాణాంతకం కాదని.. ప్రజలకు ఆందోళన అవసరం లేదని.. కానీ ముందస్తు జాగ్రత్తలు కూడా అవసరం అంటున్నారు.

# ఉత్తరాంధ్రపై జగన్ గురి

**విశాఖపట్టణం, అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
ఉత్తరాంధ్ర పై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టారా? పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారా? వచ్చే ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారా? అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ఇప్పుడే వ్యూహం రూపొందిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2029 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఎక్కువ సీట్లు తెచ్చుకుంటేనే వైసీపీకి ఛాన్స్ ఉంటుంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు ఎన్నికలను ఎదుర్కొంది. అందులో రెండింట దారుణ పరాజయం చవిచూసింది. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం.. ఉత్తరాంధ్రలో ఆరు సీట్లను గెలుచుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది ఉత్తరాంధ్రలో. అందుకే మరోసారి ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఉత్తరాంధ్రలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాయలసీమ అండదండగా నిలుస్తూ వస్తోంది. అక్కడ 70కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2014లో వైసీపీకి అక్కడ మెజారిటీ వచ్చింది. 2019లో స్వీప్ చేసింది. 2024లో మాత్రం ఓ ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అందుకే వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో మెజారిటీ సీట్లు దక్కించుకొని.. ఉత్తరాంధ్రలో మెరుగైన స్థానాలు పొందితే.. మ్యాజిక్ ఫిగర్ దాటవచ్చు అన్నది జగన్మోహన్ రెడ్డి అంచనా. అయితే ఎట్టి పరిస్థితుల్లో ఉత్తరాంధ్రలో వచ్చే స్థానాలను అనుసరించి మాత్రమే వైసిపి అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంటుంది. అందుకే మూడున్నర ఏళ్ల ముందే ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు జగన్మోహన్ రెడ్డి. అందుకే సీనియర్లను యాక్టివ్ చేస్తున్నారు.ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అందులో ఓ 20 స్థానాలపై గురిపెట్టినట్లు సమాచారం. ఉత్తరాంధ్రలో సీనియర్లుగా బొత్స సత్యనారాయణ,ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాసు వంటి సీనియర్లు ఉన్నారు. వారితోనే ఈసారి రాజకీయం చేసి ఉత్తరాంధ్రను దక్కించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటు పరాన్ని నిరసిస్తూ నర్సీపట్నంలో ఆందోళన చేయనున్నారు. మొత్తం ఉత్తరాంధ్రను ఆకట్టుకునేలా భారీ ప్లాన్ రూపొందించారు. విశాఖలో భారీగా పరిశ్రమల ఏర్పాటు జరుగుతోంది. పెట్టుబడులు కూడా వస్తున్నాయి. అది కచ్చితంగా కూటమికి ప్లస్ అవుతుంది. అందుకే ఈ పరిశ్రమల ఏర్పాటుకు జరుగుతున్న భూ సమీకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపులో జరుగుతున్న లోపాలపై పోరాటం చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. తద్వారా కూటమి దూకుడుకు కళ్లెం వేయడంతో పాటు పార్టీని కొంతవరకు నిలబెట్టవచ్చని భావిస్తున్నారు. ఆయన ప్రయత్నాలు మరి ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## ఆర్టీసీ చార్జీల పెంపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

**హైదరాబాద్ ( లక్ష్యం న్యూస్ )**
పెరిగిన ఆర్టీసీ చార్జీలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. వారంతా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బస్సులోని ప్రయాణికులతో మాట్లాడారు. సుధీర్రెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ తదితరులు పెంచిన ఛార్జీలను తగ్గించాలని నినాదాలు చేసారు.

# చేశాం... చెప్పుకోలేకపోయాం

**కడప అక్టోబరు 7, ( లక్ష్యం న్యూస్ )**
మేం చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రజలకు అన్నీ చేశాం కానీ? వాటిని ప్రచారం చేసుకోలేకపోయాం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణుల వద్ద వ్యక్తం చేసిన బాధ ఇది. అయితే ఆయన బాధకు కారణం కూటమి ప్రభుత్వం చర్యలు. ఒకవైపు అభివృద్ధి చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. కానీ ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం పనులు వెళుతున్నాయి. ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. అలాగని వైసీపీ మాదిరిగా వాలంటీర్లు లేరు. ఐ ప్యాక్ లాంటి టీం కూడా లేదు. అయినా సరే కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీనిని చూసి జగన్మోహన్ రెడ్డి తలలు పట్టుకుంటున్నారు. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఆయన తేడా గుర్తించలేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వాలంటీర్లు ఉండేవారు. ప్రతి 50 కుటుంబాల బాధ్యతలను చూసేవారు. వారే ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేవారు. చక్కటి చిరునవ్వుతో లబ్ధిదారులను పలకరించేవారు. అయితే ఆ పింఛన్ అందిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. అసలు ప్రజా ప్రతినిధులతో సంబంధం లేదని.. వాలంటీర్ల చొరవతోనే తమకు పింఛన్లు అందుతున్నాయని భావించేవారు లబ్ధిదారులు. అస్సలు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యం ఉండేది కాదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అలా కాదు. సీఎం చంద్రబాబు ప్రతినెలా ఒకటో తేదీన ఏదో ఒక జిల్లాకు వెళు తున్నారు. స్వయంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల సైతం ప్రజల్లోకి వెళ్లి పింఛన్లు అందించగలుగుతున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు బాగానే అమలు చేస్తున్నామని.. బాధ్యతగా పర్యవేక్షిస్తున్నామని ప్రజలకు సంకేతాలు పంపగలుగు తున్నారు.ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోల్లోనే ప్రయాణించి వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో పథకాన్ని ప్రారంభించారు. వీలున్నంతవరకు ఎటువంటి హడావిడి లేకుండా.. ఆటో డ్రైవర్లతో మమేకం అయ్యారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లోకి పంపగలిగారు.అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తాము ఎన్నో చేశామని.. చెప్పుకోలేకపోయామన్న బాధ వెనుక.. కూటమి ప్రభుత్వ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పట్లో ప్రభుత్వ పథకం అమలు చేసిన క్రమంలో మీడియాకు ప్రకటనలు ఇచ్చేవారు. వాలంటీర్లతో పని పూర్తి చేయించేవారు. తాను మాత్రం తాడేపల్లిలో బటన్ నొక్కేవారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులకు, ముఖ్య నాయకులకు ఎటువంటి పని లేకుండా చేసేవారు. ఆ విషయాన్ని మరిచి తాము అన్నీ చేశామని.. కానీ చెప్పుకోలేకపోయామన్న బాధ పడుతున్నారు. కానీ అసలు విషయాన్ని గ్రహించారు కానీ.. ఆయన ఎట్టి పరిస్థితుల్లో చెప్పుకోలేరు.

# అంటు వ్యాధులు అరికట్టుటలో

## ఆరోగ్య ఆశా కార్యకర్తల భాగస్వామ్యం చాలా కీలకం

## - అసిస్టెంట్ మలేరియా అధికారి జె,గోవిందరావు



**దెందులూరు, అక్టోబర్ 7 :(లక్ష్యం)**
అంటువ్యాధులు అరికట్టులో ఆరోగ్య ఆశా కార్యకర్తల భాగస్వామ్యం చాలా కీలకమని అనేక జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలోను, జ్వరాలు అరికట్టుటలోను ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సేవలు అభినందనీయమని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక దెందులూరు మండలం పోతునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని కాలాలలో జ్వరాల ఉంటాయని ముఖ్యంగా డెంగ్యూ జ్వరాల ప్రబల డానికి ఎక్కువ రోజులు మంచినీటి నిలువ ప్రాంతాలు పరిశుభ్ర పరచుకోకపోవడం చేసుకోకపోవడం వలన డెంగ్యూ దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల లలో గుడ్లు పెడుతుంది కాబట్టి ఇంటి బయట ఇంటి లోపల ఉన్న నీటి నిల్వ ప్రాంతాలైన డ్రమ్ములు తొట్టెలు పూల కుండీలు రుబ్బురోలు ఎయిర్ కూలర్స్ పల్లపు నీటి నిల్వ ప్రాంతాల వారానికి ఒకసారి ఫ్రైడే ఆచరించాలని ముఖ్యంగా దోమల నిర్మూలించాలంటే దోమ లార్వాలను ఎలిమినేషన్ చేయవలసిన ఆవశ్యాకత ఉందని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన అలాగే డెంగ్యూ జ్వరం సంభవించినప్పుడు నిర్వహించవలసిన 5 విధులు గూర్చి ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు వివరించారు కల్పించాలని ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ ఎం పి హెచ్ ఈ ఓ ప్రభాకర్ రావు , అరుంధతి దేవి హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు సురేష్ హెల్త్ సూపర్వైజర్స్ హరిబాబు సత్యవతి, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు

# తొక్కిసలాట... విజయ్ తో కమలం సంప్రదింపులు

**చెన్నై, అక్టోబరు 7,( లక్ష్యం న్యూస్ )**
కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తొక్కిసలాట ఘటన తర్వాత తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్‌తో బీజేపీ సంప్రదింపులు జరిపినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తన అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి కాషాయ పార్టీ విజయ్ భారీ అభిమానులను వినియోగించుకోడానికి కృషి చేస్తోందని వర్గాలు సూచించాయి. టీవీకే నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన బీజేపీ సీనియర్ నేత ఒకరు.. డీఎంకే అన్యాయంగా విజయ్‌ను టార్గెట్ చేసుకుంటే ఆయన ఒంటరికాదని చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ ఘటనపై సీబీఐ విచారణ కోరుతూ టీవీకే వేసిన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు తోసిపుచ్చింది.డీఎంకేను ఇరుకునపెట్టాలని భావిస్తోన్న బీజేపీ.. తన రాజకీయ భవిష్యత్తును అగమ్యగోచరంలో పడేసిన కరూర్ తొక్కిసలాట ఘటన నుంచి బయటపడటానికి విజయ్ కాస్త ఓర్పు పాటించాలని సలహా ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు, ఈ విషాద ఘటన అనంతరం తనకు మద్దతు తెలిపిన రాజకీయ నాయకులకు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా టీవీకేతో సంప్రదింపులు జరిపిందని సమాచారం. ఇది, రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న ద్రావిడ ప్రధాన పార్టీలు డీఎంకే, అన్నాడీఎంలకు గండికొట్టి జాతీయ పార్టీలు తమ ఉనికిని చాటుకోడానికి ఈ పరిణామాన్ని అవకాశంగా చూస్తున్నాయని సూచిస్తుంది.పరిణామాలు తమిళనాడు రాజకీయ ముఖచిత్రాన్నే మార్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తానని ప్రకటించిన విజయ్.. తాజా పరిణామాలో తన వ్యూహాన్ని మార్చుకునే అవకాశం ఉంది. కాగా, ఇటీవల తమిళనాడు బీజేపీ ఇంఛార్జ్‌గా నియమితులైన జయ్ పాండా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా తమిళనాడులోని బీజేపీ సీనియర్ నేతలు, పదాధికారులతో సమావేశం కానున్నారు.అటు, ఢిల్లీలో ఉన్న తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై.. కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన వివరాలు, దాని రాజకీయ ప్రభావంపై పార్టీ నాయకులకు నివేదిక ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేపై వ్యతిరేకత స్పష్టంగా ఉంటుందని భావిస్తోన్న బీజేపీ.. విపక్ష ఓట్ల చీలిపోకూడదనే వ్యూహంతో టీవీకేపై దృష్టి సారిస్తున్నారు.కాగా, కరూర్‌లో సెప్టెంబరు 27న జరిగిన ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది చనిపోయిన ఘటనలో డీఎంకే ప్రభుత్వంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ర్యాలీకి తగిన స్థలాన్ని కేటాయించలేదని, అవసరమైన భద్రత కల్పించలేదంటూ విమర్శలు వచ్చాయి. సీసీటీవీ ఫుటేజీలు, సంబంధితశాఖ అధికారుల వివరణతో ప్రభుత్వం కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది. గతంలో ఎన్నడూ ఇటువంటి ఘోరమైన సంఘటన జరగకపోవడంతో టీవీకేను ఇది సందిగ్ధంలో పడేసింది. తొక్కిసలాట సమయంలో టీవీకే కార్యకర్తలు సహాయక చర్యలు చేపట్టలేదని, బాధితులను పరామర్శించకుండానే విజయ్ చెన్నైకు వెళ్లిపోయినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO